# మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల జోరు

## ● భూత్పూర్ మున్సిపాలిటీకి 96 నామినేషన్లు

**- ఆయా పార్టీల ర్యాలీలలో పాల్గొన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే జీఎంఆర్, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆల**

**భూత్పూర్, జనవరి30, ప్రభాతవార్త :** మున్సిపాలిటీ ఎన్నికలకుగాను భూత్పూర్ మున్సిపాలిటీకి ఈ నెల 28 నుంచి 30వరకు మూడ్రోజుల్లో మొత్తం 96నామినేషన్లు దాఖలు అయ్యాయి. నామినేసన్లు ఆరంభమైన తొలిరోజు బుధ వారం ఒకే ఒక నామినేషన్ దాఖలు కాగా, రెండో రోజు గురువారం 16నామినేషన్లు దాఖలయ్యాయి. ఇక చివరి రోజైన శుక్రవారం అత్యధికంగా 79నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు చెబుతున్నారు. వార్డుల వారీగా నామినేసన్లను పరిశీలిస్తే ఒకటో వార్డు నుంచి 10, రెండో వార్డు నుంచి 11, మూడో వార్డు నుంచి 8, నాల్గో వార్డు నుంచి 9, ఐదోవార్డు నుంచి 10, ఆరో వార్డు నుంచి 11, ఏడో వార్డు నుంచి 9, ఎనిమిదో వార్డు నుంచి 10, తొమ్మిదోవార్డు నుంచి 9, పదోవార్డు నుంచి మొత్తం 96నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్లు దాఖలు చేసిన వారిలో ఎనిమిదోవార్డు నుంచి అధికార పార్టీ కాంగ్రెస్ బలపరిచిన చైర్మన్ అభ్యర్థి ఎం బాలకోటి(బాలు)కాగా, బీఆర్ ఎస్ అభ్యర్థి, మాజీ కౌన్సిలర్ అజీజ్(అజ్జు), బీజేపీ నుంచి జిల్లా బీజేపీ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎండి పారూక్ ఉన్నారు. ఆరో వార్డు నుంచి కెంద్యాల శ్రీనివాస్(బీజేపీ), కెంద్యాల మశ్చేందర్(కాంగ్రెస్), బీఆర్ఎస్ నుంచి మాజీ కౌన్సిలర్ రామకృష్ణలున్నారు. ఐదో వార్డునుంచి బీఆర్ఎస్అభ్యర్థి మూషబాలస్వామి, మహానంది (బీజేపీ), అధికారపార్టీ కాంగ్రెస్ అభ్యర్థిగాపట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కెంద్యాల పద్మ పోటీపడుతున్నారు. ఇక నాల్గోవార్డు నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గడ్డం ప్రేమ్‌కుమార్, కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం సాయి ప్రసాద్, బీజేపీ నుంచి మండి మన్యం పోటీ పడుతున్నారు. ఇక బీసీ మహిళకు కేటాయించిన తొమ్మిదోవార్డు నుంచి అధికార పార్టీ అభ్యర్థిగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ మాతృమూర్తి సూర్యకళ, బీఆర్ఎస్ నుంచి కడప పద్మ ప్రధానంగా పోటీలో ఉన్నారు. రెండో వార్డు నుంచి నిమ్మల అన్నపూర్ణ(కాంగ్రెస్), సుజాత(బీఆర్ఎస్)లు ప్రధానంగా పోటీ పడుతున్నారు. మూడో వార్డు నుంచి అధికార పార్టీ కాంగ్రెస్ నుంచి పార్టీ సీనియర్ నాయకుడు లాలూ నాయక్‌తో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రాము నాయక్ ప్రధానంగా పోటీ పడుతున్నారు. ఎస్టీ మహిళకు కేటాయించిన తొమ్మిదోవార్డు నుంచి బీఆర్ఎస్ నుంచి ఎల్ సంధ్య, కాంగ్రెస్ పార్టీ నుంచి చంద్రకళ, బీజేపీ నుంచి పాల్త్యావత్ మోతీబీక్యానాయక్ పోటీ పడుతున్నారు. ఒక ఒకటోవార్డు నుంచి అధికార పార్టీ కాంగ్రెస్ అభ్యర్థిగా చైర్మన్ అభ్యర్థి ముడావత్ బాలకోటి సతీమణి ముడావత్ మాధురి, బీఆర్ఎస్ నుంచి ఆర్ రమాదేవి ప్రధానంగా పోటీలో ఉన్నారు. అన్ని వార్డుల్లో అధికార పార్టీ కాంగ్రెస్‌కు రెబల్స్ బెడద తప్పట్లేదు. ఒకటో వార్డు మొదలుకుని పదోవార్డు వార్డు వరకు కాంగ్రెస్ రెబల్స్ నామినేషన్ వేశారు. నాల్గోవార్డు నుంచి అధికార పార్టీ కాంగ్రెస్ రెబల్‌గా గడ్డం ఎల్లప్ప, ఏడోవార్డు నుంచి రెబల్ అభ్యర్థిగా మట్టి ఆనంద్‌కుమార్, తొమ్మిదోవార్డు నుంచి నేనావత్ వెంకటేష్ సతీమణి రెబల్‌గా నామినేషన్ వేశారు. పదో వార్డు నుంచి పార్టీ ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌గౌడ్, పులగుర్ల మల్లేష్‌లు వారి సతీమణులను కాంగ్రెస్ రెబల్స్ పోటీలో నిలిపినట్లు విశ్వసనీయ సమాచారం. ఒకటోవార్డు నుంచి కాంగ్రెస్ రెబల్‌గా శంకర్‌నాయక్ సతీమణి రెబల్‌గా పోటీతున్నట్లు తెలిసింది.

## ● నారాయణపేటలో 202, మక్తల్‌లో 131

**నారాయణపేట, జనవరి30 ప్రభాతవార్త :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని మున్సిపాలిటీల్లో నామినేషన్ల ప్రక్రియ చివరి రోజు ఉత్సాహంగా కొనసాగింది. వివిధ రాజకీయ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు భారీగా బరిలోకి దిగడంతో ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. నారాయణపేట మున్సిపాలిటీలో మొత్తం 24 వార్డులు ఉండగా, మొత్తం 202 నామినేషన్లు దాఖలైనట్లు ఆర్‌డీఎంఏ ప్రొఫార్మా–I నివేదిక వెల్లడించింది. ఒక్కరోజులోనే 121 మంది అభ్యర్థులు 164 నామినేషన్లు దాఖలు చేయడం విశేషం. పార్టీ వారీగా కాంగ్రెస్ 72 నామినేషన్లతో ముందంజలో ఉండగా, బీఆర్ఎస్ 48, బీజేపీ 41 నామినేషన్లు దాఖలు చేశాయి. ఏఐఎంఐఎం నుంచి 6, టీడీపీ నుంచి 2, ఇతర గుర్తింపు పొందిన పార్టీల నుంచి 6 నామినేషన్లు వచ్చాయి. అదేవిధంగా 27 మంది స్వతంత్ర అభ్యర్థులు బరిలోకి దిగారు. కోస్గి మున్సిపాలిటీలోని 16 వార్డులకు మొత్తం119 నామినేషన్లు దాఖలయ్యాయి. మద్దూర్ మున్సిపాలిటీలో కూడా 16 వార్డులకు 89 నామినేషన్లు నమోదు అయ్యాయి. మక్తల్ మున్సిపాలిటీలో మొత్తం 16 వార్డులు ఉండగా, మొత్తం 131 నామినేషన్లు దాఖలయ్యాయి. చివరి రోజైన జనవరి 30న ఒక్కరోజులోనే 87 నామినేషన్లు దాఖలవడం గమనార్హం. మక్తల్‌లో కాంగ్రెస్ 45, బీజేపీ 32, బీఆర్ఎస్ 23, బీఎస్పీ 9, సీపీఎం 1, ఏఐఎంఐఎం 3, టీడీపీ 5నామినేషన్లు దాఖలు చేశాయి. ఇతర గుర్తింపు పొందిన పార్టీల నుంచి 14 నామినేషన్లు నమోదయ్యాయి. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో నామినేషన్ల సంఖ్య అధికంగా ఉండటంతో ఈసారి ఎన్నికలు హోరాహోరీగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**అయిజ జనవరి30, ప్రభాతవార్త:** పట్టణంలో మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం ముగిసింది ఇందులో భాగంగా పట్టణంలోని మొత్తం 20 వార్డులకుగాను 103 నామినేషన్లు వచ్చాయని మున్సిపల్ కమిషనర్ సిహెచ్ సైదులు తెలిపారు. ఇందులో పార్టీల వారిగా బీఎస్పీ 4, బిజెపి 19, కాంగ్రెస్ 32, బి ఆర్ఎస్ 43, ఇతరులు 2, ఇండిపెండెంట్ 3 మొత్తం 103 మంది నామినేషన్లు వేశారు దీంతో పట్టణంలో నామినేషన్ల పర్వం ముగిసింది.

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# బీజేపీకి మేయర్ అవకాశం ఇవ్వండి



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి డికె అరుణ

- ◆ మహబూబ్‌నగర్ కార్పొరేషన్ పైన బీజేపీ జెండా ఎగురవేయాలి
- ◆ సిట్ నోటీసులు ఎన్నికల స్టంట్
- ◆ కాంగ్రెస్, టిఆర్ఎస్ మధ్య అండర్‌స్టాండింగ్ పాలిటిక్స్
- ◆ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 30 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ మేయర్‌గా బీజేపీకి అవకాశం ఇవ్వాలని, కార్పొరేషన్ పై బిజెపి జెండా ఎగురవేయాలని మహబూబ్‌నగర్ ఎంపీడీకే అరుణ ప్రజలను కోరారు. ఫోన్ టాపింగ్ కేసులో కేసీఆర్ కు సెట్ నోటీసులు ఇవ్వడం కేవలం ఎన్నికల స్టంట్ మాత్రమేనని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్యాంపుకార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ప్రజలను మోసం చేసినందుకు ఏదో ఒకటి తెరపైకి తేవడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని ఆరోపించారు. ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ తెర పైకి తెచ్చారని పేర్కొన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్యలో ఉన్న అండర్స్టాండింగ్ పాలిటిక్స్ వల్లే ఇది సాధ్యమవుతుందని ఆరోపించారు. కాళేశ్వరం, ఈ కార్ రేస్ నివేదికలు వచ్చాయి. రెండేళ్లలో ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. సిట్ నోటీసులు ఎన్నికల వేళ మాత్రమే ఎందుకు గుర్తుకు వచ్చిందో ప్రజలకు చెప్పాలని వివరించారు. కాంగ్రెస్, అవగాహన ఒప్పందంలో భాగంగా ఎన్నికలలో కాంగ్రెస్‌కి లబ్ది చేకూర్చేందుకు సిట్ నోటీసులు అందజేసిందని పేర్కొన్నారు. చర్యలు తీసుకుంటున్నామని చెప్పడం నాటకం మాత్రమే అని అన్నారు. చర్యలు తీసుకునే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కి లేదని, కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు ఎన్ని డ్రామాలు చేసిన ప్రజలు నమ్మబోరని చెప్పారు. ఎన్నికల స్టంట్‌లకు ప్రజలు మోసపోవద్దని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. గద్వాలఎమ్మెల్యే బిఆర్ఎస్‌లో ఉన్నారని స్పీకర్ చెప్పారు. కానీ కాంగ్రెస్ కి ఓటు వేయండని ఎమ్మెల్యే ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఆ పార్టీకి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ నుంచి నిలబడి గెలవాలని –మిగతా4లో..

# ఆధార్ సేవలు నిలిచిన కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలి

**నారాయణపేట, జనవరి 30 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఆధార్ ప్రాజెక్ట్ అసిస్టెంట్ మేనేజర్ దామోదర్, అసిస్టెంట్ కలెక్టర్ శ్రీను, అదనపు డీఎస్పీ లింగయ్యతో పాటు కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు హాజరయ్యారు. సమావేశంలో ఆధార్ సేవలపై పెండింగ్ అంశాలను సమీక్షించారు. ముఖ్యంగా ఎన్‌బీయూ పెండెన్సీ, యూడైస్ పాఠశాలల వారీగాఉన్న పెండెన్సీపై చర్చించారు. జిల్లాలో పనిచేయని ఆధార్ కేంద్రాలు ఉన్న మండలాల్లో వెంటనే ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఏఈకే కేంద్రంలో కొత్త రేటు చార్ట్‌తో పాటు చెల్లుబాటు అయ్యే సహాయక పత్రాల జాబితాను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. అలాగే డీసీపీఓ, డీఎస్‌డబ్ల్యూఓలు సహాయక పత్రాల ధృవీకరణలో సహకరించడంతో పాటు ఆధార్‌నమోదు లేని అనాథ వ్యక్తుల కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

ఈ సమావేశంలో ఎల్‌డీఎం విజయ్ కుమార్, ఈడీఎం విజయ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా నామినేషన్ల ప్రక్రియ

**నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**మక్తల్ టౌన్, జనవరి 30 ప్రభాతవార్త :** కలెక్టర్ మక్తల్ మున్సిపాలిటీ లో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. శుక్రవారం నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థుల బ్యాంక్ అకౌంట్ నంబర్లు, అఫిడవిట్లు, అవసరమైన ఇతర ధ్రువపత్రాలు తీసుకుంటున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అక్కడ నామి నేషన్లు దాఖలు చేస్తున్న ఒకరిద్దరు అభ్యర్థులతో మాట్లాడిన కలెక్టర్ ఏర్పాట్లు, సౌకర్యాల గురించి వాకబు చేశారు. కేంద్రాలలో వీడియో గ్రఫీ, సీసీ కెమెరాల ఏర్పాటు ను చూశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో శనివారం స్క్రూటినీ నిర్వహించిన తర్వాత ఫిబ్రవరి 1న అప్పీలు అవకాశం, 2న డిస్పోజల్ అప్పీల్స్, 3న నామినేషన్ల ఉపసంహరణఅదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని, 11 న పోలింగ్, 13న ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉంటుందని కలెక్టర్ వెల్లడించారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ కోసం ఆయా పట్టణాలలో సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం మక్తల్ మినీ స్టేడియంలో ఉన్న స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ (ఓట్ల లెక్కింపు)సెంటర్‌ను ఆమెతనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్లలో అన్ని ఏర్పాట్లు, అవసరమైన అన్ని వసతులు కల్పించాలని, బారికేడ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే ఎన్నికల సామాగ్రి పంపిణీ ( డిస్ట్రిబ్యూషన్/రిసెప్షన్) సెంటర్‌ను విశాలమైన మిని స్టేడియంలో ఏర్పాటు చేయాలని, ఆయా కేంద్రాల వద్ద భద్రతా పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్ర మంలో మక్తల్ మున్సిపల్ ఎన్నికల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్‌గౌడ్, తహసిల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీ రాములు, సీఐ రామ్‌లాల్, మున్సిపల్ కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



నామినేషన్‌ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

# నామినేషన్ల స్వీకరణలో నిబంధనలు పాటించాలి

**● వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**

**ఆత్మకూర్ జనవరి 30, ప్రభాతవార్త:** త్వరలో జరగనున్న మున్సిపాలి టీ ఎన్నికలకు సంబంధించి అధికారులతో పాటుగా ఆయా రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు నిబంధనలు కచ్చితంగా పాటించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ సురభి అన్నారు. శుక్రవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని నామినే షన్ల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయా రాజకీయ పార్టీల నాయకులతో పాటుగా స్వతంత్ర అభ్యర్థులు వేసే నామినేషన్‌సైతం స్వీకరించిన వెంటనే టీపోల్కు తక్షణమే అప్డేట్ చేయాలని తద్వారా ఎలాంటి గందరగోళ పరిస్థితులు తలెత్తకుండా ఉండే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధంగా ఉందని అధికారులకు అటు ప్రజా ప్రతినిధులు ఆయా రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కార్యాలయంలో 10 వార్డులకు సంబంధించి ఏర్పాటు చేసిన ఆయా నామినేషన్ల కౌంటర్లను ప్రత్యేకంగా తనకే నిర్వహించి అధికారుల ద్వారా పలు విషయాలను అడిగితెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ వెంబడి ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్ తాసిల్దార్ చాంద్ పాషాతో పాటుగా పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నామినేషన్ల ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

# నష్టపరిహారం చెల్లించాలని రైతుల ధర్నా



ధర్నా చేస్తున్న రైతులు , నాయకులు

**ఖిల్లాగణపురం జనవరి30, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఘనప సముద్రం రిజర్వాయర్లో ముంపునకు గురైనరైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని శుక్రవారం స్థానిక బస్టాండ్ ఆవరణలో అఖిలపక్షానికి చెందిన రైతులు ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నల్ల మద్ది రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ముంపు రైతులకు ప్రభుత్వం అందజేస్తామన్న నష్టపరిహారాన్ని వెంబడి అందజేయాలని రైతులు తీవ్రంగా నష్టపోయారని వారికి పరిహారంతో పాటు న్యాయపరమైన పునరావాసం రైతులకు భరోసాను కల్పించాలని కోరారు. –మిగతా4లో..

# ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- ● ఫిబ్రవరి 25 నుండి మార్చి 13 నిర్వహణ
- ● ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పరీక్షల నిర్వహణ
- ● హాజరు కానున్న 21,884 విద్యార్థులు
- ● మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 30 ప్రభాతవార్త :** ఫిబ్రవరి 25వ తేదీ నుండి మార్చి 13వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలో విసి సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ విషయమై సంబంధిత జిల్లాఅధికారులతో సమీక్ష నిర్వహించారు. ఫిబ్రవరి 25 నుండి మార్చి 13 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయని తెలిపారు. ఫిబ్రవరి 2 వ తేదీ నుండి ఫిబ్రవరి 21 వరకు 34 కేంద్రాల్లో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించటం జరుగుతుందని ఆమె తెలిపారు. జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం పరీక్షలకు 21,884 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరు కానున్నట్లు అధికారులువివరించారు. ఇంటర్ మొదటి సంవత్సరం జనరల్ 8983 మంది, ఒకేషనల్ 1876 మంది మొత్తం10,859 మంది, రెండవ సంవత్సరం జనరల్ 9169, ఒకేషనల్ 1856 మంది విద్యార్థులు, మొత్తం 11,025 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరంపరీక్షల కోసం 35 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 17, తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాలలో1, తెలంగాణమైనార్టీ గురుకుల జూనియర్ కళాశాలలో2, ప్రైవేట్ అన్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో 15 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు పలు సూచనలను, ఆదేశాలను జారీ చేస్తూ పరీక్షల సందర్భంగా 144 వ సెక్షన్ విధించాలని, ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రం చుట్టూ జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్షలు నిర్వహించే ఫిబ్రవరి 25 నుండి మార్చి 13 వరకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఇవ్వాలని, సీసీ కెమెరాల మధ్య పరీక్షలు నిర్వహించనున్నందున విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. అదేవిధంగా పరీక్షల సమయంలో పరీక్ష కేంద్రాలలో తాగునీరు, లైటింగ్, ఫర్నిచర్, ఫ్యాన్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇంటర్ పరీక్షల నిర్వహణ ప్రశాంతంగా నిర్వహించేలా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సంబంధిత శాఖల అధికారులను కోరారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారిణి కౌసర్ జహాన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్, ఆర్టీసీ, సమాచార, పోస్టల్, తదితర శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

# వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు

- నీటి సమస్యల నివారణకు ఫిబ్రవరి 2వ నుండి ప్రత్యేక డ్రైవ్
- గ్రామాల్లో నీటి సరఫరా వ్యవస్థపై నిశిత పరిశీలన
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి30 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలో రాబోయే వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ దేవ సహాయం, మిషన్ భగీరథ ఎస్ఈ జగన్ మోహన్, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో కలిసి జిల్లాలు త్రాగునీటి వేసవి ప్రణాళికపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తాగునీటి సరఫరాపైమిషన్ భగీరథ, ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీర్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలతో సమీక్ష నిర్వహించారు. ముందుగా క్షేత్ర స్థాయిలో తాగునీటి సరఫరా పరిస్థితి గురించి సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వేసవిలో నాగర్ కర్నూల్ జిల్లాలోని 754 హ్యాబిటేషన్లలోని 209326 కుటుంబాలకు ప్రతి రోజు గ్రామీణ ప్రాంతాల్లో ఒక ఇంటికి 100 లీటర్ల తాగునీరు, పట్టణ ప్రాంతాల్లో ఒక ఇంటికి రోజుకు 150 లీటర్ల తాగునీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ఉన్న 1216 ట్యాంకులను శుభ్రం చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి సరఫరా అంశం అత్యంత కీలకమైనదని, దీనిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా తీరును ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పకడ్బందీగా పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపైన ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎక్కడైనా నీటి ఎద్దడి తలెత్తితే వెంటనే యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని తెలిపారు. అవసరమైన చోట చేతి పంపులు, బోరు మోటార్లు, పైప్ లైన్ల మరమ్మతులు వంటివి సకాలంలో చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. అందుబాటులో ఉన్న అన్ని వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, నీటి ఎద్దడి కారణంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదన్నారు. అవసరం ఉన్నాదగ్గర ట్యాంకర్లను వినియోగించాలని తెలిపారు. మున్సిపల్ కార్యాలయాలకు, వాటర్ వర్క్స్, గ్రామ పంచాయతీ పరిధిలో, మున్సిపల్ పరిధిలో టోల్ ఫ్రీ, కాల్ సెంటర్ నెంబర్లు ప్రతి ఒక్కరికీ తెలిసేలా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలోని మండలాల పరిధిలో గల నివాస ప్రాంతాలకుసరిపడా నీటి నిలువలు అందుబాటులో ఉన్నాయా లేదా అన్న అంశం మీఅందరికీ అవగాహన ఉండాలని, అవగాహన ఉంటే సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పరిష్కరించడాని వీలవుతుందని అన్నారు. మండల ప్రత్యేక అధికారులతో పాటు తహసీల్దార్లు, ఎంపిడిఓలు క్షేత్ర స్థాయిలో నీటి సరఫరాతీరును అనునిత్యం పర్యవేక్షణ జరపాలని సూచించారు. స్పెషల్ ఆఫీసర్లు క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తూ, ఎక్కడైనా లోపాలు గమనించిన వెంటనే వాటిని సరిదిద్దాలని, తాగునీటి వ్యవస్థకుఇబ్బంది తలెత్తకుండా అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని మార్గనిర్దేశం చేశారు. ముఖ్యంగా మిషన్ భగీరథ ద్వారా పూర్తి స్థాయిలో నిర్ణీత పరిమాణంలో నీటి సరఫరా జరుగుతోందా లేదా అన్నది మండల అధికారులు, గ్రామ పంచాయతీల –మిగతా4లో..



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

# జలాల్‌పూర్ చెక్‌పోస్ట్ వద్ద రూ.4,17,200 నగదు పట్టివేత



చెక్‌పోస్టు వద్ద నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు

**నారాయణ పేట, జనవరి30 ప్రభాతవార్త:** నారాయణ పేట జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జలాల్‌పూర్ చెక్‌పోస్ట్ వద్ద ఎఫ్‌ఎస్‌టీ ఫ్లయింగ్ స్క్వాడ్ టీం ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. తనిఖీల సమయంలో యాద్గిరి నుండి నారాయణపేటకు వస్తున్న మహమ్మద్ యూనస్ వద్ద రూ.2,17,200 నగదు స్వాధీనం చేసుకున్నారు. అలాగే కర్నాటక నుండి నారాయణపేటకు వస్తున్న అశోక్ నగర్ (నారాయణపేట)కు చెందిన నాగిరెడ్డి వద్ద రూ.2,00,000 నగదు గుర్తించారు. ఈ రెండు ఘటనల్లో మొత్తం రూ.4,17,200నగదుపట్టుకున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న నగదును తదుపరి చర్యల నిమిత్తం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని నగదు గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్లు వెల్లడించారు. ఎన్నికల కోడ్ అమలులోఉన్న నేపథ్యంలో చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీలు నిరంతరం కఠినంగా కొనసాగుతాయని, ప్రజలు అవసరం లేకుండా పెద్ద మొత్తంలో నగదు, మద్యం లేదా ఇతర విలువైన వస్తువులు తరలించవద్దని ఎస్ఐ వెంకటేశ్వర్లు సూచించారు.

# శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించాలి

- ● నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు
- ● పర్యవేక్షించిన మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి30 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా మున్సిపల్ ఎన్నికల చివరి రోజు నామినేషన్ దాఖలు సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి శుక్రవారం మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్, భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఎన్నికల నియమావళిని ఖచ్చితంగాఅమలు చేయాలని, అభ్యర్థులు, నాయకులు, వారి అనుచరులు నిబంధనలకు లోబడి వ్యవహరించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద గుంపులు గుమికూడకుండా చర్యలు తీసుకోవాలని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నామినేషన్ ప్రక్రియ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలుతీసుకోవాలని ప్రత్యేక నిఘాఏర్పాటు చేయాలని, అవసరమైన చోట అదనపు బలగాలను మోహరించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన జిల్లాఎస్పీ, జిల్లా వ్యాప్తంగా పోలీస్ యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.

# బందోబస్తును పర్యవేక్షించిన ఎస్పీ శ్రీనివాసరావు

**గద్వాల జనవరి 30, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల్ జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో గత మూడు రోజులుగా నామినేషన్ కేంద్రాల వద్ద పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టిన పోలీసులు, పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా రాకపోకలను నియంత్రిస్తున్నారు. నామినేషన్ కేంద్రాలను ఎప్పటికప్పుడుపరిశీలిస్తూ పర్యవేక్షణ చేపడుతున్న గద్వాలడీఎస్పీ మొగులయ్య, సీఐటంగుటూరు శ్రీనివాస్, నామినేషన్‌కు వెళ్తున్న అభ్యర్థులను పరిశీలిస్తూ ఎలాంటిఅంతరాయం లేకుండా విధులు నిర్వహిస్తున్న గద్వాల్ పట్టణ ఎస్సై కళ్యాణ్‌కుమార్, రూరల్ ఎస్సై శ్రీకాంత్‌తో పాటు ఇతర మండలాలఎస్ఐలు, పోలీస్‌సిబ్బందిశాంతిభద్రతలనుకట్టుదిట్టంగా నిర్వహిస్తున్నారు.

## వైభవంగా అంజనగిరి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**ఖిల్లా గణపురం జనవరి 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గట్టుకడిపల్లి గ్రామం అంజన గిరి లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్స వం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్పవృక్ష వాహనాన్ని అలంకరించి స్వామివారి మూర్తిని ఊరేగించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మెగారెడ్డి దంపతులు స్వామి వారికి పట్టు అందజేసి కళ్యాణం జరిపించారు. సన్నాయి వాయిద్యాలు వేద పండితుల మంత్రోచ్చారణతో ఆలయ పరిసర ప్రాంతాలు మారుమోగాయి. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని పలు గ్రామాలనుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి దంపతులు

## ఆన్లైన్ ద్వారానే రైతులకు యూరియా పంపిణీ

**మండల వ్యవసాయ అధికారి వెల్లడి**

**ఆత్మకూర్ జనవరి 30, ప్రభాతవార్త :** రాబోయే రవి సీజన్ కు సంబంధించి రైతులకు ఆన్లైన్ ద్వారానే యూరియాను సరఫరా చేసేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి అరవిందు అన్నారు. శుక్రవారం రోజు ఆత్మకూరు మండలంలోని జూరాల గ్రామంలో గల రైతు వేదిక దగ్గర ఏర్పాటు చేసిన ఉమ్మడి మండల ల ఎరువుల డీలర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు యూరియా యాప్ ద్వారానే యూరియా అను పొందాలని యాప్ ద్వారా దరఖాస్తు చేసుకున్న తక్షణమే సంబంధిత డీలర్ల వద్ద నేరుగా యూరియాను రైతులు తీసుకోవచ్చని తద్వారా ఉమ్మడి మండలంలో ప్రతి డీలర్ దగ్గర ఉన్నటువంటి యూరియాస్ స్టాప్ రిజిస్టర్లు నేరుగా రైతులకు తెలుసుకొని అవకాశం ఏర్పడుతుందని ఆయన అన్నారు.. యూరియా యాప్ ద్వారా రైతులకు యూరియా అందించేందుకు డీలర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల ఉమ్మడి మండలాల్లో చెందిన వ్యవసాయ డీలర్లు హర్షం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మరియు అమర్చింత మండలాలకు చెందిన వ్యవసాయ డీలర్లు పలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి

## సమస్యలు ఉంటే తెలపండి

**విద్యార్థులకు పియూ విసి శ్రీనివాస్ సూచన**

**మహబూబ్‌నగర్, జనవరి 30 ప్రభాతవార్త:** ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి శ్రీనివాస్ సూచించారు. పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ॥ జి.ఎన్ శ్రీనివాస్ పాలమూరు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొ॥ పి. రమేష్ బాబు యూనివర్సిటీ పీజీ కాలేజ్ మొదటి సంవత్సరము వివిధ విభాగాల తరగతులను సందర్శించి విద్యార్థినీ, విద్యార్థులను సిలబస్ అడిగి తెలుసుకున్నారు. అలాగే ల్యాబ్‌లను పరిశీలించారు. ఈసందర్భంగా ప్రొ॥ జిఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు క్లాసులకు హాజరు కావాలని అలాగే ల్యాబ్‌లను ఉపయోగించుకోవాలని ఖాళీ సమయంలో లైబ్రరీలో ఉన్నటువంటి సబ్జెక్టుకు సంబంధించిన పుస్తకాలను స్టడీ చేయాలని సూచించారు. అలాగే పాలమూరు విశ్వవిద్యాలయంలో గల ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి విద్యార్థిని, విద్యార్థులు తీసుకునే మెడిసినల్ రిజిస్టర్ ని తనిఖీ చేసారు. అనంతరం బి ఫార్మసీ మొదటి సంవత్సరము తరగతులను సందర్శించి డి ఫార్మసి పరీక్షలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. డి మధుసూదన్ రెడ్డి, అసోసియేట్ ప్రొ॥ డా. నూర్జహాన్, ఫార్మసి కాలేజ్ ప్రిన్సిపాల్ డా. సి. హెచ్ రవికాంత్ వివిధ విభాగాల హెచ్ఓడిలు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న పియూ విసి శ్రీనివాస్

## యూరియా కావాల్సిన రైతులు యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవాలి

**ఉప్పునుంతల, జనవరి 30 ప్రభాతవార్త :** మండలంలో కావాల్సిన రైతులు యాప్ డౌన్లోడ్ చేసుకొని యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి క్రొర రమేష్ సూచించారు. శుక్రవారం ఉప్పునుంతల క్లస్టర్ రైతు వేదిక వద్ద మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పై ఉపాధి కూలీలకు అవగాహన కల్పించేందుకు ముఖ్య అతిథిగా అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ హాజరయ్యారు. అనంతరం మండల వ్యవసాయ శాఖ అధికారి క్రొర రమేష్ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేసిన యాప్ పట్ల అవగాహన కల్పించారు. రైతులు తన మొబైల్ ద్వారా యాప్ డౌన్లోడ్ చేసుకొని యూరియా బుకింగ్ చేసుకునే విధానాన్ని వివరించారు. అదేవిధంగా మండల విస్తీర్ణ అధికారులు త్వరలోనే కొంతమంది యువకులకు యాప్ పట్ల శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, దీంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని అధికారులకు సహకరించాలని ఎఓ రమేష్ కోరారు.



యాప్ గురించి వివరిస్తున్న అధికారి కుర్ర రమేష్

## స్క్రూటినీ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి**

**వనపర్తి, జనవరి 30 ప్రభాతవార్త :** మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం సాయంత్రంతో ముగియగా శనివారం స్క్రూటినీ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రణాళికలు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ నుండి మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ప్రత్యేక అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. స్క్రూటినీ సందర్భంగా ఎలాంటి విషయాలను పరిశీలించాలి, గదిలోకి ఎంతమందిని అనుమతించాలి అనే విషయాలను వివరించారు. స్క్రూటినీ సందర్భంగా తిరస్కరణకు గురైన అభ్యర్థులు ఫిబ్రవరి ఒకటవ తేదీన ఆర్డీఓకు అప్పీల్ చేసుకోవాల్సి ఉంటుందని తెలియచేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ప్రత్యేక అధికారులు టెలికాన్ఫరెన్స్‌లో ఉన్నారు.



జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి (ఫైల్)

## కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమన్వయ కమిటీ ఏర్పాటు

**కన్వీనర్‌గా చలవగాలి అమరేందర్ రాజు ఎన్నిక**

**మహబూబ్‌నగర్, జనవరి 30 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు, పార్టీ అభ్యర్థుల మధ్య సమన్వయం, ఐక్యత కోసం ప్రత్యేక సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. ఒకే వార్డులో నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులను కూర్చోబెట్టి సమన్వయం చేసి, బీఫారం ఇచ్చిన అభ్యర్థి విజయం సాధించడం కోసం ఈ కమిటీ కృషి చేస్తుందని సభ్యులు తెలిపారు. కన్వీనర్‌గా చలవగాలి అమరేందర్ రాజు, కో కన్వీనర్‌లు గా వినోద్ కుమార్, నయీమ్ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా బెక్కరి అనిత, సత్తూరు చంద్రకుమార్ గౌడ్, మల్లు నర్సింహ్మారెడ్డి, మైత్రి యాదయ్య, పాలకొండ బ్రహ్మయ్య, సాయిలు యాదవ్ ఉన్నారు. ఎన్నికల ప్రచారం, పార్టీ ఆదేశాల అమలు, కార్యకర్తల సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించే దిశగా ఈ కమిటీ కీలకంగా పనిచేస్తుందని సభ్యులు తెలిపారు.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి బిజెపి పెద్ద కుట్ర

**ఉప్పునుంతల, జనవరి 30 ప్రభాతవార్త :** స్థానికంగా ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లకుండా 2005లో కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు చేయడం జరిగిందని తమిళనాడు ఎఐసిసి పరిశీలకులు, టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల రైతువేదిక వద్ద ఉపాధి కూలీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర పన్నుతున్నారని , రాష్ట్ర ప్రభుత్వంపై భారం మోపి చట్టాలు తీసుకొచ్చి మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉన్న మహాత్మా గాంధీ పేరు తొలగించి విక్షిత్ భారత్‌గ్యా రెంటీ ఫర్ రోజ్ గర్ అండ్ జీవికా మిషన్ (గ్రామీణ్) విడిసి ఆర్ఎంజీ పేరు పెట్టి జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని తొలగించేందుకు బిజెపి ప్రభుత్వం తీవ్ర ప్రయత్నం చేస్తుందని, వారు అమలు చేసిన చట్టాన్ని తక్షణమే వెనక్కి తీసుకొని రద్దు చేయకపోతే తీవ్రస్థాయిలో ఆందోళన చేపట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంపై 40 శాతం ఆర్థిక భారం మోపి ఈ పథకాన్ని రద్దు చేసేందుకు మోడీ ప్రభుత్వం ఏదో రకంగా ప్రయత్నాలు చేస్తున్నారని, ఎన్ని కుట్రలు పన్నినా ఉపాధి హామీ పథకం రద్దు చేస్తే సహించేది లేదన్నారు. ప్రజల పై భారం మోపి ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చ రించారు. ప్రజల నుంచి ట్యాక్సీలు వసూలు చేసి ప్రజలకు ఉపాధి కల్పించకుండా పథకాలను నిర్వీర్యం చేయడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఎమ్మెల్యే అన్నారు. సత్వరమే అమలు చేసిన చట్టాన్ని రద్దు చేయాలని, లేని ఎడల బిజెపి ప్రభుత్వ వైఖరికి నిరసనగా గడప గడప లో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో తమిళనాడు ఏఐసిసి పరిశీలకులు, టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ తో పాటు రాజీవ్ పంచాయతీ రాజ్ సంఘటన్ కన్వీనర్ శత్రు నాయక్, స్థానిక సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు, ఉప సర్పంచ్ అంతటి శైలజ వెంకటయ్యగౌడు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, బిసి జేఏసీ నాయకులు కాశన్న యాదవ్, ఎస్సై వెంకట్ రెడ్డి, ఈజీఎస్ ఎపిఓ పర్వతాలు, మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ , ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య, నాయకులు రతన్ సింగ్, చంద్రు నాయక్, తిప్పర్తి జగన్మోహన్ రెడ్డి, సూరం ప్రశాంత్ రెడ్డి ( బిట్టు) , కొత్త అచ్చుతారెడ్డి, పాతుకుల రామచంద్రయ్య, శ్రీ ఉమా మహేశ్వర దేవస్థాన కమిటీ డైరెక్టర్ బొల్లే లక్ష్మయ్య, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రత్లావత్ కృష్ణ, బొల్లె బాలయ్య, వార్డు మెంబర్లు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



ఉప్పునుంతలలో ఉపాధి కూలీలకు అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

# గాంధీని మరిచిన నాయకులు

**భూత్పూర్, జనవరి 30, ప్రభాతవార్త :** శుక్రవారం జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని తాము గాంధేయవాదులమని చెప్పే నాయకులు పూర్తిగా విస్మరించారు. గాంధీ వర్ధంతి శుక్రవారం రోజున భూత్పూర్ జాతీయ రహదారి-44 కూడలిలో ఉన్న గాంధీ విగ్రహం నిర్మానుషంగా పడి ఉండడం పలువురిని విస్మయానికి గురిచేసింది. సత్యం, అహింస ప్రధానాయుధాలుగా ఉపయోగించి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీని వర్ధంతి రోజున గాంధీ ఆ మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించాల్సిన గాంధేయవాదులమని చెప్పే వివిధ పార్టీల నాయకులు గాంధీ విగ్రహానికి ఎలాంటి పూలమాలలు వేయలేదు సరికదా, కనీసం గాంధీ విగ్రహం ముందు నివాళులర్పించి మౌనం పాటించలేకపోయారని పలువురు గాంధేయవాదులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల చివరి తేది జనవరి 30న ఉండడంతో అధికార పార్టీకాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్‌లతో పాటు బీజేపీ ఇతర ఇండిపెండెంట్లు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు ఆయా పార్టీల అధినేతలు, అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తాము బలపరిచే అభ్యర్థులతో భారీ ర్యాలీలు, ఊరేగింపు నిర్వహిస్తూ చౌరస్తాలో ఉన్న గాంధీ విగ్రహం వైపు దృష్టిని మరల్చకపోవడం దురదృష్టకరమని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పటాసుల మోతలు, డీజేల పాటలు, డప్పు వాయిద్యాల చప్పుళ్లతో గాంధీ విగ్రహం ముందు నుంచే వెళ్లారు తప్పా, జనవరి 30న గాంధీ వర్ధంతి అనే సంగతినే విస్మరించారని పలువురు పెదవి విరుస్తున్నారు. నామినేషన్ల చివరి రోజు అంటూ హడావిడి చేశారే తప్పా, దేశానికి స్వరాజ్యం తెచ్చిన జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహం ముందు నుంచి వెళ్తూ గాంధీని విస్మరించడంతో ఆ మహాత్ముని వర్ధంతి గుర్తు లేకపోవడం కడుశోచనీయమని పలువురు పేర్కొంటున్నారు.



భూత్పూర్ చౌరస్తాలో వర్ధంతి రోజు ఎలాంటి పూలమాలలు లేక ఉన్న గాంధీ విగ్రహం

# క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

**కోయిలకొండ జనవరి 30, ప్రభాతవార్త :** క్రీడాకారులు క్రీడారంగంలో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సీఎం కప్ క్రీడల చైర్మన్, ఎంపీడీవో ధనుంజయ్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కోయిలకొండలో గల జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను మండల తహసిల్దార్ రాజాగణేష్ , ఎస్సై తిరు పాజి, గ్రామ సర్పంచ్ సుజాత ఆనంద్ , గ్రామ ఉపసర్పంచ్ డి తిరుపతయ్య గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై విద్యాసాగర్ గౌడ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలలో క్రీడాకారులు ఓటమి చెందిన అది గెలుపుకు నాందిగా భావించి ముందుకు సాగాలన్నారు, క్రీడలలో విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడలు మానసి కొల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. క్రీడాకారులు మండలస్థాయిలో విజేతలుగా నిలిచి జిల్లా సాయి అక్కడినుంచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని వారు సూచించారు. గ్రామీణ ప్రాంతాలలోని ఆణిముత్యాలను వెలికి తీసేందుకే ప్రభుత్వం క్రీడా పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. క్రీడా పోటీలకు అన్ని గ్రామాల నుంచి సర్పంచులు, ఉప సర్పంచులు వివిధ విభాగాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మినా మినహాజుద్దీన్ , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం అఖిల్ అహ్మద్, సర్పంచులు మధుసూదన్ రెడ్డి, రవి యాదవ్, సంధ్యారాణి నరేష్ , సిర్ర వంశీ, ఎం రాము నాయక్, నాయకులు పిట్ల శేఖర్, గౌస్, రవి నాయక్, మండల యువజన కాంగ్రెస్ విభాగం అధ్యక్షులు వేముల విక్రం తేజ్ గౌడ్, వై పవన్ కుమార్ గౌడ్, బండి నాగరాజు, వార్డు సభ్యులు ఎం రామస్వామి, ఏం భరత్, రవి, అబ్బు చావుస్, మైబు, తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులతో క్రీడల చైర్మన్, ఎంపీడీవో

# మక్తల్‌లో త్వరలో ఇంటిగ్రేటెడ్ స్కూల్

**ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది**

**విద్య, జ్ఞానం ఎవరి సొత్తు కాదు**

**కలలను విద్యార్థులు సహకారం చేసుకోవాలి**

**మురళీధర్ రెడ్డి విద్యాదాతగా గుర్తింపు :మంత్రి వాకిటి శ్రీహరి**

**మాగనూర్, జనవరి 30 ప్రభాతవార్త:** ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని రాష్ట్ర క్రీడ, పశుసంవర్ధక శాఖ, మత్స్య, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం మాగనూర్ జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు మురళీధర్ రెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మురళీధర్ రెడ్డి నిత్య జీవితంలో భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందుకోడానికి మార్గం చూపించే దేవుళ్ళు ఉపాధ్యాయులు అని అన్నారు. అబ్దుల్ కలాం చెప్పిన విధంగా కలలు కని వాటిని సహకారం చేసే దిశగా విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. ప్రైవేటు బడులకన్న ప్రభుత్వ బడిలోనైనా విద్య అందుతుందని అన్నారు. ప్రభుత్వ బడులలో చదివిన విద్యార్థులే సివిల్స్‌కు ఎంపిక అవుతున్నారని గుర్తు చేశారు. మక్తల్‌లో రూ. 230కోట్లతో ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రారంభం చేస్తామన్నారు. విద్యా జ్ఞానం ఎవరి సొత్తు కాదని కష్టపడి చదివితే అందరికీ అందుతుందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. మురళీధర్ రెడ్డి ఉపాధ్యాయుడిగా చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన సేవలను కొనియాడారు. వయస్సు కుమాత్రమే రిటైర్మెంట్ గాని తెలివికి కాదన్నారు. తనకున్న జ్ఞానంతో సమాజ అభివృద్ధికి తనవంతు కృషి చేయాలని కోరారు. ఆయనశేష జీవితంలో అష్ట ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయ బృందం మంత్రికి సన్మానం చేసి కార్యక్రమానికి వచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సహచర ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించి ప్రశాంత జీవితం కొనసాగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు పుష్పగుచ్ఛాలతో కోలాహలంతో స్వాగతం పలికారు. మాకు ఇంతకాలం ప్రేమ, ఆప్యాయతలతో విద్య బోధన చేసిన సారు ఇక రారని తెలిసి బాధతో విద్యార్థులు కంటతడి పెట్టుకున్నారు. అప్పుడప్పుడు పాఠశాలకు రావాలని విద్యార్థులు మురళీధర్ రెడ్డిని కోరారు. విద్యార్థులు చక్కగా చదువుకుని తన పేరు నిలబెట్టాలని అన్నారు. నేను ఎప్పుడు మీతోనే ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాగనూర్ సర్పంచ్ దండు జనార్దనమ్మ, స్కూల్ చైర్మన్ ఇందిరమ్మ, పాఠశాల ఉపాధ్యాయ బృందం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్‌తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పదవి విరమణ చేసిన ఉపాధ్యాయున్ని సన్మానిస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి

# రోడ్డు ప్రమాదంలో నల్లగొండ వాసి మృతి

**ఉప్పునుంతల, జనవరి 30 ప్రభాతవార్త :** శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిలోని సూర్య తండా సమీపంలో జాతీయ రహదారి 765 లో శుక్రవారం ఉదయం గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో నల్గొండ జిల్లా కట్టంగూరు కు చెందిన కారింగు శ్రీకాంత్ (23) అనే యువకుడు మృతి చెందినట్లు ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నల్గొండ జిల్లా కట్టంగూరుకు చెందిన కారింగ్ శ్రీకాంత్ చెరుకు రామన్న వద్ద గత రెండు సంవత్సరాల నుంచి టి ఎస్ 05 యు2648 నెంబర్ గల వాహనం పై డ్రైవర్‌గా పని చేస్తున్నాడని, అందులో భాగంగా శుక్రవారం కట్టంగూరు నుంచి అచ్చంపేటకు బొంగుల లోడ్ తో వస్తుండగా సూర్య తండా సమీపంలో వాహనం డోర్ తీసుకొని దిగుతుండగా డిండి నుంచి అచ్చంపేట వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం వాహనం ఢీకొట్టింది. దీంతో మృతుడు కారింగు శ్రీకాంత్ అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు. మృతుని తల్లి కారింగ్ సైదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.



జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకోని కారింగ్ శ్రీకాంత్ మృతి

## అవార్డు గ్రహీతను సన్మానించిన ఎమ్మెల్యే



ఉప్పునుంతల ఫార్మసిస్ట్ కుమార చారిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే

**ఉప్పునుంతల, జనవరి 30 ప్రభాతవార్త :** స్థానిక ప్రాథమిక వైద్యశాలలో పనిచేస్తున్న కుమార చారి ప్రతిభ అవార్డు అందుకున్నారు. ఫార్మసిస్ట్ కుమార చారిని శుక్రవారం అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, ఎంపిడిఓ వరుణ్ తేజ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, వైద్య అధికారిణి డా. స్వప్న, డా. శివలీల, డా. అభిలాష్ , వైద్య సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## అయ్యవారిపల్లి నుంచి నానాపురం రోడ్డు పనులు ప్రారంభం



చెరువు వరకు రోడ్డు పనులు ప్రారంభం

**ఉప్పునుంతల, జనవరి 30 ప్రభాతవార్త:** మండలంలోని అయ్యవారిపల్లి నుంచి పెనిమిళ్ళ గ్రామ పంచాయతీ శివారు ప్రాంతమైన నానాపురం రోడ్డు పనులను అయ్యవారిపల్లి గ్రామ సర్పంచ్ జిల్లెల్ల జగత్ రెడ్డి ప్రారంభించారు. గత కొన్నేళ్లుగా ఎదురు చూస్తున్న కళ నేటితో ముగిసింది. అయ్యవారిపల్లి గ్రామ సర్పంచ్ జిల్లెల్ల జగత్ రెడ్డి ప్రత్యేక కృషితో ఈ మార్గం పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అయ్యవారిపల్లి గ్రామ సర్పంచ్ జిల్లెల్ల జగత్ రెడ్డి, గ్రామస్తులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.


## నేడు జిరాంజీ సామాజిక ప్రజా వేదిక

**చిన్న చింతకుంట, జనవరి 30 ప్రభాతవార్త:** విబి జి రాంజీ పథకం కింద చేపట్టిన పనులకు సామాజిక తనిఖీ నిర్వహించి నేడు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉదయం 10 గంటలకు మండల స్థాయి సామాజిక ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అధికారి లక్ష్మీనరసింహులు ఒక ప్రకటనలో తెలిపారు. జి రాంజీ పథకం కింద ఏప్రిల్ 2024 సంవత్సరం నుంచి 31 మార్చి 2025 వరకు చేపట్టిన పనులకు గాను సామాజిక తనిఖీ బృందం ఆయా గ్రామాలలో పర్యటించి జిరాంజి కింద చేపట్టిన పనులపై విచారణ చేసిన నివేదికను మండల స్థాయి సామాజిక ప్రజా వేదికలో వివరిస్తారని ఆయన తెలిపారు. ఈ ప్రజా వేదికకు ప్రజాప్రతినిధులు, అధికారులు, కూలీలు హాజరుకావాలని ఆయన కోరారు.

## లెప్రసీ వ్యాధి పట్ల అవగాహన

**ఉప్పునుంతల, జనవరి 30 ప్రభాతవార్త :** మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామపంచాయతీఆవరణలో గ్రామసర్పంచ్ చింతగాళ్ళ శ్రీనివాసులు, వైద్య అధికారిణి డా. స్వప్న ఆధ్వర్యంలో లెప్రసీ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. ఈవ్యాధి నివారణకై ప్రతిఒక్కరూ సహకరిస్తూ వాటి నివారణ కోసం తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో స్థానికసర్పంచ్ చింతగాళ్ళ శ్రీనివాసులు, వైద్యఅధికారిణి డా. స్వప్న, డా. అభిలాష్, ఫార్మసిస్టు కుమార చారి, నర్సింగ్ ఆఫీసర్ ఉపత్, సూపర్‌వైజర్ ప్రభావతి, ఎఎన్ఎం దేవి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతి



**వెల్దండ, జనవరి 30 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని పోచ మ్మ గడ్డ తండా నూతన గ్రామపంచాయతీ భవనానికి స్థలం కేటాయించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ మహిపాల్‌నాయక్ శుక్రవారం తహసిల్దార్ కార్తీక్ కుమార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీకి పక్కా భవనం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, స్థలం కేటాయించినట్లయితే నూతన భవనాన్ని నిర్మించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జయరాంనాయక్‌తో పాటు తదితరులున్నారు.

## త్వరలో తెలంగాణ డాక్టర్ల నియామకం

**తమిళనాడు ఎఐసిసి పరిశీలకులు డా. చిక్కుడు వంశీకృష్ణ**

**ఉప్పునుంతల, జనవరి 30 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో వైద్య శాఖ పరిధిలో దాదాపు 2 వేల 500 మంది డాక్టర్ల నియామకం జరుగుతుందని తమిళనాడు ఎఐసిసి పరిశీలకులు, టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక వైద్యశాలను ఆయన సందర్శించారు. వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, వైద్య సిబ్బంది ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల గౌరవించాలని ఎమ్మెల్యే సూచించారు. ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది, వారి పనితీరు తదితర అంశాలపై ఎమ్మెల్యే ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన ఉప్పునుంతలలో ఉన్న హెల్త్ కమ్యూనిటీ సెంటర్ లో 24 గంటలు సేవలు అందించాలని, వైద్య సిబ్బంది రోగులకు వైద్య సేవలందించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. అనంతరం ఆస్పత్రి సిబ్బంది ప్రగతి నివేదిక పట్ల అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఆస్పత్రి విభాగాల హాజరు నివేదికను పరిశీలించారు. ఆస్పత్రి సందర్శించిన వారిలో ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణతో పాటు ఎంపీడీఓ వరుణ్ తేజ, వైద్య అధికారులు డా. స్వప్న, డా. శివలిల, డా. అభిలాష్, వైద్య సిబ్బంది, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## గాంధీ వర్ధంతి నిర్వహించిన నాయకులు

**నవాబుపేట, జనవరి 30 ప్రభాతవార్త :** భారత స్వాతంత్ర్యోద్యమ నాయకుడు మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని మండల పరిధిలోని ఎన్మన్‌గండ్ల, కొండాపూర్ గ్రామాలలో శుక్రవారం గాంధీజీ వర్ధంతిని నిర్వహించారు. శాంతి, సత్యాగ్రహాల మార్గంలో గాంధీజీ బ్రిటిష్ వారిని ఎదిరించి, ప్రజలను సంఘటితం చేసి స్వరాజ్యం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన అహింసా సిద్ధాంతం దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఎందరో పోరాట యోధులకు స్ఫూర్తినిచ్చింది. ఈ దినోత్సవం జాతీయోద్యమంలో గాంధీజీ పాత్రను స్మరించుకోవడానికి, స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన వీరులను గౌర వించుకోవడం మన బాధ్యత అని గ్రామ సర్పంచ్ రంజిత్ గౌడ్, కొండాపూర్ గ్రామ సర్పంచ్ రాఘవేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, గ్రామపంచాయతీ బృందం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్తగుళ్ల బాలరాజ్, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లక్ష్మీపల్లిలో పౌరహక్కుల దినోత్సవం

**చిన్నంబావి,జనవరి 30 ప్రభాతవార్త :** మండల పరిధిలోని లక్ష్మీపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని గ్రామసర్పంచ్ ఇటికాల పెంటమ్మ ఆధ్వర్యంలో మండలపరిధిలో ఉన్నతాధికారులు హాజరై నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ శ్రీనివాసులు,ఎంపీడీవో ఆదర్శగౌడ్ మాట్లాడుతూ నేడు సభ్య సమాజం కుల,మత బేధాలు లేకుండా అందరూ కలసి,మెలసి జీవించాలని అన్నారు. ఇప్పటికి ఇంకా ఎవరైనా అంటరానితనం పాటించి కులం పేరుతో దూషించిన,పవిత్ర దేవాలయాలలోకి ప్రవేశం నిషేదించిన,హోటల్లలో రెండు గ్లాసుల పద్దతి పాటించిన మాకు ఫిర్యాదు చేస్తే పోలీస్ అధికారులతో కలిసి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.అదేవిధంగా మన మండలం లోని కొప్పునూర్ ఎస్సీ బాలుర వసతి గృహంలో వచ్చే విద్యా సంవత్సరంలో ఎవరైనా విద్యార్థుల వసతి గృహంలో వారి తల్లిదండ్రులు చేర్పించాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ చట్టాలపై అవగాహన కల్పించారు ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు,ఎంపీడీఓ ఆదర్శ గౌడ్, కొప్పునూర్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి,పోలీస్ శాఖ సిబ్బంది,మెడికల్ సిబ్బంది,రెవెన్యూ,పంచాయతీ రాజ్ సిబ్బంది, సర్పంచ్ పెంటమ్మ,షెడ్యూల్డ్ కులాల ప్రజలు తదితరులు హాజరయ్యారు.

## చివరి రోజు జోరుగా నామినేషన్లు

**నారాయణపేట, జనవరి 30 ప్రభాతవార్త :** నారాయణపేట పట్టణ కేంద్రంలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల చివరి రోజు కావడంతో రాజకీయ వాతావరణం ఉత్కంఠభరితంగా మారింది. పోటాపోటీగా కాంగ్రెస్, బీజేపీ, టీఆర్ఎస్ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా నామినేషన్లు దాఖలు చేశారు. పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి తమ అభ్యర్థులకు మద్దతు తెలిపారు.



నామినేషన్లు దాఖలు చేస్తున్న అభ్యర్థులు

నినాదాలతో పట్టణ కేంద్రం సందడిగా మారింది. అభ్యర్థులు గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తూ ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున చైర్మన్ అభ్యర్థిగా సరిత హరి నారాయణభట్టడ్, బీజేపీ తరఫున కొండా శ్వేత సత్య యాదవ్ నామినేషన్లు దాఖలు చేశారు. టీఆర్ఎస్ పార్టీ మాత్రం ఇప్పటివరకు తమ చైర్మన్ అభ్యర్థిని అధికారికంగా ప్రకటించలేదు. ఈ నేపథ్యంలో టీఆర్ఎస్ వ్యూహాత్మకంగా బీజేపీకి మద్దతు ఇవ్వవచ్చనే ఊహాగానాలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో ఎన్నికల ప్రచారం మరింత వేగం పుంజుకునే సూచనలు కనిపిస్తున్నాయి. మొత్తంగా నారాయణపేట పురపాలక పోరులో నువ్వా నేనా" అన్నట్టుగా పోటీ తీవ్రంగా కొనసాగేలా కనిపిస్తోంది.

## సీఎం కప్ రెండో ఎడిషన్‌ను ప్రారంభించిన ఎంపీడీవో, తహసీల్దార్

**శ్రీరంగాపూర్,జనవరి 30 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సీఎం కప్ రెండో ఎడిషన్ ను శ్రీరంగాపూర్ తహసిల్దార్ రాజు, ఎంపీడీవో రవి నారాయణ ప్రారంభించడం జరిగింది. మండల స్థాయి కమిటీ సభ్యులు ఈవెంట్ యొక్క ప్రాముఖ్యత గురించి వారి ఉత్తమ ప్రదర్శన అందించడానికి క్లస్టర్ జట్లను ప్రోత్సహించారు. రూరల్ టుగ్లోబల్ క్రాఫ్టింగ్‌ది ఛాంపియన్స్ అనే దార్శనికతతో, దాగి ఉన్నటువంటి ప్రతిభను గుర్తించడం ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం అంతేకాకుండా మన శ్రీరంగాపూర్ మండలం నుండి భవిష్యత్తు ఛాంపియన్లను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకోవాలని క్రీడాకారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ తాసిల్దార్ రాజు, ఎంపీడీవో రవి నారాయణ, సర్పంచ్ మద్దిలేటి, ఉపసర్పంచ్ కళ్యాణి కారి కాజా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి, పిఇటి, ఉపాధ్యాయ బృందం, ఏఎస్ఐ మన్యపు రెడ్డి, మధు, క్రీడాకారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## యూరియా యాప్‌పై అవగాహన

**చిన్నంబావి, జనవరి 30 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొప్పునూరు సింగల్ విండో కార్యాలయంలో ఎఈఓ సుభాహాన్ పాష ఆధ్వర్యంలో యూరియా మొబైల్ ఆప్ నందు బుకింగ్ చేసి రైతులు కొనుగోలు చేసే విధంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్డెమాన్ బిచ్చన్న, ఉప సర్పంచ్ సుదర్శన్ రెడ్డిలు మాట్లాడుతూ రైతులు ఇంటి దగ్గర నుంచే యూరియాను బుక్ చేసుకొని, తీసుకోవాలని గతంలో లాగా క్యూలైన్ లో నిల్చొని ఇబ్బంది లేకుండా పారదర్శకంగా పంపిణీ చేసే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. కొప్పునూర్ శివారులో దాదాపుగా శనగలు, మినుములు, నువ్వులు అధిక మోతాదులో సాగు చేయడం జరిగింది. రైతులు ఒకే సారి యూరియాని తీసుకోకుండా దఫాలుగా పంటకు సరిపడే మోతాదులో అవసరమైనంత వరకు మాత్రమే వాడుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జంగా బీచుపల్లి యాదవ్ ,బంకుమిది చక్రధర్ రెడ్డి, కేశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అగ్గన్నగారి ప్రతాప్ రెడ్డి,బాలు యాదవ్, పసుల భరత్, బంకుమిది రాంభూపాల్ రెడ్డి, సీఈఓ నాగరాజు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



యూరియాను కొనుగోలు పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## నామినేషన్ పత్రాలను సమగ్రంగా పరిశీలించాలి

**అమరచింత జనవరి 30, ప్రభాతవార్త:** మున్సిపాలిటీ ఎన్నికల వీధులలో పాల్గొనే అధికారులు అభ్యర్థులు వేసిన నామినేషన్ పత్రాలను సమగ్రంగా పరిశీలించాలని వనపర్తి జిల్లా కలెక్టర్, ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం అమరచింత మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మున్సిపల్ నామినేషన్ కేంద్రాలను సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, ఎన్నికల అధికారులు నామినేషన్ స్వీకరణలో నిబంధనలు ప్రకటిబంధిగా పాటించాలని, నామినేషన్ పత్రాలను ఎప్పటికప్పుడు అధికారులు టి పోల్ వైట్ సైట్ లో అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. అలాగే జిల్లా కలెక్టర్ అమరచింత ప్రభుత్వ ఉన్నంత పాఠశాలలో ఏర్పాటు చేయనున్న ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ నిర్వహించారు. ఎన్నికల వీధుల్లో పాల్గొనే సిబ్బందికి ఎన్నికల సామాగ్రిని ఈనెల 9న పంపిణీ చేయడానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని, కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసులు భారీ కేడు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ దగ్గర భద్రత పరంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల యాదయ్య, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ నదీమ్ నూరాల్, తదితరులు ఉన్నారు.



మున్సిపల్ కార్యాలయం దగ్గర మాట్లాడుతున్న కలెక్టర్

# ప్రజలు మెచ్చిన కాంగ్రెస్ ప్రజాపాలన

- రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్న బీఆర్ఎస్,బీజేపీలు
- బీఆర్ఎస్,బీజేపీలు కుమ్మక్కయి ప్రభుత్వ పథకాలకు అడ్డుతగులుతున్నాయి
- భూత్పూర్‌లో ప్రతిపక్షాలపై దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల ముధసూధన్‌రెడ్డి(జీఎంఆర్) విమర్శనాస్త్రాలు



భూత్పూర్‌లో కాంగ్రెస్ నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్ ఇతర నాయకులు

**భూత్పూర్,జనవరి 30,ప్రభాతవార్త :** సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో రాష్ట్రంలో ప్రజలు మెచ్చిన పాలనను సాగిస్తున్నదని దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) అన్నారు.గత పాలకులు పదేళ్ల కాలంలో దోరికింది దోచుకుని రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని విమర్శించారు.రెండేళ్లలో తమ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పలు పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. తాము అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్శితులై ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులు,కార్యకర్తలు తమ పార్టీలో చేరుతున్నారన్నారు.ఇటీవల జరిగిన స్థానిక ఎన్నిక సంస్థల సర్పంచి ఎన్నికల్లో తమ పార్టీకి ప్రజలు పట్టం కట్టి అఖండ మెజార్టీనిచ్చారని,ఇది సహించని బీఆర్ఎస్,బీజేపీలు కుమ్మక్కయి తమ పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల చివరి రోజు శుక్రవారం తమ పార్టీ అభ్యర్థుల నామినేషన్ల దాఖలు కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.పట్టణంలోని పదివార్డులలో తమ పార్టీ అభ్యర్థులు,ప్రపోజర్స్ కాంగ్రెస్ అభిమానులు,నాయకులు,కార్యకర్తలు,ప్రజలు,మహిళలతో అమిస్తాపూర్ నుంచి భూత్పూర్ వరకు రెండు కిలోమీటర్ల మేర నిర్వహించిన భారీ ఊరేగింపు,ర్యాలీ,ప్రదర్శనలో ఎమ్మెల్యే జీఎంఆర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా భూత్పూర్ చౌరస్తాలో ఏర్పాటైన కార్నర్ మీటింగ్‌లో ప్రజలు,కార్యకర్తలు,నాయకులు, పార్టీ అభ్యర్థులనుద్దేశించి మాట్లాడుతూ అభివృద్ధి పథంలో నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు.భూత్పూర్ పట్టణ మున్సిపాలిటీలోని రోడ్లను గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు.గత ప్రభుత్వంలో భూత్పూర్ మున్సిపాలిటీ చైర్మన్ తన సొంత వార్డులో రోడ్లను పట్టించుకోలేదని విమర్శించారు.ఎళ్ల తరబడి అస్తవ్యస్థంగా గోప్లాపూర్ రోడ్డును పట్టించుకునే పాపాన పోలేదని అన్నారు.తమ ప్రభుత్వం అధికారం చేపట్టాక కోట్ల నిధులు వెచ్చించి ఇంటర్నల్ రోడ్లతో పాటు గ్రామీణరోడ్లను అభివృద్ధి పరిచినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో పార్టీ అభ్యర్థులతో పాటు పార్టీ పట్టణ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,మాజీ ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి,మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు కెంద్యాల పద్మమ్మ,భూత్పూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చైర్మన్ అభ్యర్థి బాలకోటి(బాలు),ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థులకు ఎంపీ డీకే అరుణ దిశానిర్దేశం




మాట్లాడుతున్న ఎంపి డికె అరుణ

**నారాయణపేట,జనవరి 30 ప్రభాత వార్త:** నారాయణపేట మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో బీజేపీ తరఫున నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులకు ఎంపీ డీకే అరుణ దిశానిర్దేశం చేశారు.నారాయణపేట మున్సిపాలిటీలో మొత్తం 24 వార్డులు ఉన్నాయని,అందులో 12 జనరల్ 8బీసీ, 3 ఎస్సీ, 1 ఎస్టీ రిజర్వేషన్ కింద ఉన్నాయని తెలిపారు.మొత్తం స్థానాల్లో 50 శాతం మహిళలకు రిజర్వేషన్ ఉందన్నారు. అన్ని 24 వార్డులకూ బీజేపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు వెల్లడించారు.ఇకపై ప్రచారంపై పూర్తి దృష్టి సారించాలని,ప్రతి వార్డులో స్పష్టమైన వ్యూహాలతో ముందుకు సాగాలని సూచించారు.ప్రతి ఓటరును కలుస్తూ కేంద్ర ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి అందిస్తున్న నిధులు, అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. గతంలో బీజేపీ తరఫున గెలిచిన మున్సిపల్ చైర్మన్ తరువాత పార్టీ మారిన విషయాన్ని ప్రస్తావిస్తూ,అభివృద్ధి పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం కింద నారాయణపేట మున్సిపాలిటీకి రూ.34 కోట్లు మంజూరు చేసిందని గుర్తుచేశారు. నారాయణపేట మున్సిపాలిటీ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, ఎంపీగా తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రాంత అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు.ఉమ్మడిమహబూబ్‌నగర్ జిల్లాలోని అన్నిమున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని,నారాయణపేటలో బీజేపీకి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా బీజేపీ మున్సిపల్ కౌన్సిల్ అభ్యర్థులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అభివృద్ధే లక్ష్యంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం కృషి చేస్తోంది. కమలం వికసిస్తే వికసిత్ భారత్ సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు.

## మహబూబ్‌నగర్ కార్పొరేషన్ బరిలో జనసేన..!

**మహబూబ్‌నగర్,జనవరి30 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ కార్పొరేషన్ బరిలో మరోరాజకీయపార్టీ రంగంలోకి దిగనున్నది. మున్సిపల్ ఎన్నికలబరిలో జనసేనపార్టీ తన అభ్యర్థులను బరిలో నిలిపింది. రాష్ట్రంలోనూ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పార్టీ అధిష్టానం నిర్ణయించిందని, ఈ క్రమంలోనే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు జనసేన నాయకులు తెలిపారు. ఈ ఎన్నికల్లో జనసేన అభ్యర్థులు గెలవడంతో పాటు పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ఆశయాలు,ఈప్రాంతంపై ఆయనకున్న అనుబంధాన్ని ప్రజలకు చేరవేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు మహబూబ్‌నగర్ ఎలక్షన్‌ఇంఛార్జి బొర్రా వెంకట అప్పారావు తెలిపారు. శుక్రవారం సుమారు 20మంది జనసేన అభ్యర్థులు భారీర్యాలీతో పూల వర్షంలో పవన్ కళ్యాణ్ జెండాలు, గ్లాసు గుర్తులతో ఊరేగింపుగా వచ్చి మహాత్మా గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్‌లో నామినేషన్లు దాఖలు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో మొదటి సారి పోటీ చేస్తున్న అన్ని స్థానాలలో యువత, మహిళలు, అన్ని వర్గాల ప్రజల ఆశీర్వాదాలను పొందుతూ విజయం సాధించి ప్రజాసేవ చేస్తామని అభ్యర్థులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయడానికి ఓటు అనే ఆయుధాన్ని పోరాడే సైనికులకు ఇచ్చి.. పవన్ కళ్యాణ్, మెగాస్టార్ చిరంజీవి అభిమానులంతా జనసేన అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమాల్లో జనసేన పార్టీ నాయకులు పీఆర్ రాఘవేంద్ర, భరద్వాజ్, శివకుమార్, మీడియా కోఆర్డినేటర్ కొల్లా శంకర్, నడింపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నామినేషన్ వేయడానికి వెళ్తున్న జనసేన అభ్యర్థులు

## ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులకు ఘన సన్మానం

**శ్రీరంగాపూర్,జనవరి30 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీ రంగనాయక స్వామి దేవాలయం నందు శుక్రవారం నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన శ్రీరంగాపూర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బాలరాజును,ఉపాధ్యక్షులు శివసాగర్,గౌరవ అధ్యక్షులు రంగస్వామి, వెంకటేష్ గౌడ్,రవీందర్ గౌడ్,వేణుగోపాల్ ప్రధాన కార్యదర్శి నారాయణ,సంయుక్త కార్యదర్శి సురేష్, కోశాధికారి నరేష్ గౌడ్,కార్యవర్గసభ్యులు శ్రీనివాసులు,భాష,మద్దిలేటి,హరీష్ గౌడ్,నరేష్, కిట్టు స్వామి,కె. మద్దిలేటి,ప్రచార కార్యదర్శి శరత్‌లను శ్రీరంగాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డిచర్ల శ్రీహరి గ్రామ అధ్యక్షులు గోవిందు రామచంద్రయ్య ఎన్నికైన అధ్యక్షులు,ఉపాధ్యక్షులను కార్యవర్గ సభ్యుల కు అభినందనలు తెలియజేస్తూ శాలువతో అందరినీ ఘనంగా సన్మానించడం జరిగింది. శ్రీహరి రాజు మాట్లాడుతూ శ్రీరంగాపూర్ మండల అభివృద్ధికి జర్నలిస్టుల పాత్ర చాలా కీలకమని మండల అభివృద్ధిలో,ప్రెస్ క్లబ్ భవన నిర్మాణంలో తన వంతు కృషి అందిస్తానని, శ్రీరం గాపూర్ మండలం మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి దశలో ముందుకు తీసుకువెళ్లాలని తెలియజేయడం జరిగింది. రామచంద్ర య్య మాట్లాడుతూ గ్రామంలో సమస్యలను పరిష్కరించడంలో జర్నలిస్టులకు అందుబాటులో ఉంటూ తన సహాయ సహకారాలు అంది స్తానని పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలరాజు మాట్లాడుతూ ప్రెస్‌క్లబ్ జర్నలిస్టులందరినీ సన్మానించినందుకు ప్రెస్ క్లబ్ తరఫున అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డిచర్ల శ్రీహరి, గ్రామ అధ్యక్షులు గోవిందు, రామచంద్రయ్య, విష్ణు ముదిరాజు,బహుజన రమేషు, వార్డు సభ్యులు నవీదు,శేఖర్,సమీర్, రాజవర్ధన్,రామరాజు,తిరుపతయ్య, వెంకటేశు,రవి, కుమ్మరి శేఖరు తదితరులు పాల్గొన్నారు.



ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన దృశ్యం

## కవి రుక్మాంగదరెడ్డి లేకపోవడం తీరని లోటు : ఎమ్మెల్యే కసిరెడ్డి

**వెల్దండ,జనవరి30 ప్రభాతవార్త:** కవి రుక్మాంగదరెడ్డి లేకపోవడం తీరని లోటని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని ఆకృతి గార్డెన్‌లో నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక కల్వకుర్తి సాహితీ సమితి సంయుక్త ఆధ్వర్యంలో స్వర్గీయ కవి రుక్మాంగదరెడ్డిరెడ్డి సంతాపసభకు వనపట్ల సుబ్బయ్య సభధ్యక్షత వహించారు.కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, సీఎం సోదరులు ఎనుముల కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, పిసిబి మెంబర్ ఠాగూర్ బాలాజీసింగ్, మాజీ సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి, ఆర్యవైశ్య మహాసభజిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు పాల్గొని రుక్మాంగదరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భౌతికంగా మన నుండి దూరమైన వారి సాహిత్యం మనల్ని చైతన్యం చేస్తుందని, కవితాకథా సాహిత్యాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యలపై కవులు ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో రైతు సమితి కేవియన్‌రెడ్డి, కవులు దేవదానం, దేవకాటమరాజు నర్సింహులు, వహీద్ ఖాన్, స్కైలాబ్, తగుళ్ల గోపాల్, రామకృష్ణ, కొమ్మగాని శీనయ్య,సబిత,పోలే వెంకటయ్య,రఘురాములుగౌడ్, గడ్డం భూపాలపాల్ రెడ్డి, కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

## యాప్ ద్వారానే యూరియా కొనుగోలు చేయాలి : ఏవో

**చిన్నంబావి, జనవరి 30 ప్రభాతవార్త :** మండల పరిధిలోని రైతు సోదరులు వారు సాగు చేసిన పంటలకు యూరియా అందుబాటులో ఉందని, యూరియా ఎరువులు పొందాలంటే, యాప్ ద్వారానే బుకింగ్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పలు ఫర్టిలైజర్ షాపులను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ జనవరి 29 నుంచి రైతులు యూరియా యాప్ బుకింగ్ ద్వారా యూరియా కొనుగోలు చేయాలని అన్నారు. రైతులు ముందస్తుగా యూరియా బ్యాగులను యాప్‌లో బుక్ చేసుకోవాలని తనకు దగ్గరలో ఉన్న డీలర్లతో పాటు జిల్లాలో ఎక్కడైనా కొనుగోలు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. యాప్ ద్వారా మండలాలలో డీలర్ల వద్ద ఉన్న యూరియా బ్యాగుల సమాచారం తెలుసుకోవచ్చన్నారు. మొబైల్ నెంబరు, పట్టా పాస్ బుక్ నెంబర్ సహాయంతో యాప్ లో యూరియా బుక్ చేసుకోవచ్చని, బుక్ చేసుకున్న వెంటనే తన మొబైల్ నెంబర్ కు సమాచారంతో పాటు బుకింగ్ కోడ్ నెంబర్ వస్తుందని, ఆ కోడ్ నెంబరు చెప్పి తన బుక్ చేసుకున్న డీలర్ వద్ద 24 గంటల లోపు యూరియా బ్యాగులు కొనుగోలు చేసుకోవాలన్నారు. ఒక ఎకరం వరకు విస్తీర్ణం ఉన్న రైతులకు ఒకేసారి, 5 ఎకరాలు ఉన్న రైతులకి రెండు దపాలలో వారికి సరిపడా బ్యాగులు అందించబడతాయి. యూరియా కొరకు క్యూలైన్లో వేచి చూడడం ఉండవద్దని, ఈ యాప్ గురించి గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని, ప్రతి ఫర్టిలైజర్ షాపుల దగ్గర ఒక వాలంటీర్‌ని నియమించడం జరుగుతుందనీ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవడం జరుగుతుందని ప్రతి రైతు కూడా సహకరించగలరని వ్యవసాయ శాఖ తరపున కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో డాకేశ్వర్ గౌడ్, ఏఈఓ అరుణ, రైతులు ఫర్టిలైజర్ డీలర్లు పాల్గొన్నారు.



ఫర్టిలైజర్ షాపులకు సూచనలు చేస్తున్న దృశ్యం

## పాఠశాలకు చేయూత...



పాఠశాలకు బెంచీలు బహుకరిస్తున్న దృశ్యం

**వెల్దండ, జనవరి 30 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని పలుగుతండా గ్రామ పంచాయతిలో సర్పంచ్ రమేష్‌నాయక్ సొంత సహాయంతో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఈసందర్భంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు మైక్ సెట్, బెంచీలు అందజేయడంతో పాటు, అంగన్వాడీ కేంద్రంలో విద్యుత్ సదుపాయం ఏర్పాటు చేసి ఫ్యాన్లు, లైట్లు బహుకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో విద్యా మరియు మౌళిక వసతులు మరింత మెరుగుపడేలా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని సర్పంచ్ రమేష్ నాయక్ తెలిపారు ఈ కార్యక్రమంలో వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, ఉప సర్పంచ్ అనిత పంతు, వార్డ్ సభ్యులు వెంకటయ్య, గోపాల్, శాంతి అంజ్య, శారద శ్రీను, సంతోష్, గ్రామ పెద్దలు ధర్మ, లాలు, బావోజీ బుచ్చ, ధోలి, టీచర్ పంతు గారు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమానికి పెద్దపీట

**బిజినేపల్లి,జనవరి 30 ప్రభాతవార్త:** మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వారి ఉపాధిని మెరుగపర్చడానికి పలు పథకాలను అమలు చేస్తున్నదని చిన్నపీరు తండా సర్పంచ్ మునీందర్ నాయక్ అన్నారు. చిన్నపీరు తండా గ్రామ పంచాయతీ పరిధిలో మహిళా సంఘం భవనం నిర్మాణానికి భూమి పూజ చేశారు. సర్పంచ్ మునిందర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) సభ్యులకు స్త్రీనిధి ద్వారా రుణాలు అందిస్తున్నదని వీటితోపాటు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని దుకాణాలు ఏర్పాటుచేసి ఉపాధి పొందాలన్నారు. కార్యక్రమంలో ఏఈ కార్తిక్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మూడావత్ గోవింద్‌నాయక్,మాజీసర్పంచ్ సాలెమ్మ, ఉపసర్పంచ్ మీట్యానాయక్, దీపక్ నాయక్, ప్రశాంత్, సురేష్ నాయక్, చంద్రు నాయక్, రాత్రావత్ గోపాల్, మంగీలాల్ నాయక్, పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్టెం రామన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

**ధన్వాడ,జనవరి30 ప్రభాతవార్త :** మఖ్తల్ మాజీఎమ్మెల్యే చిట్టెం రామన్న జన్మదినాన్ని పురస్కరించుకొని ధన్వాడ బీఆర్ఎస్ పార్టీనాయకులు మఖ్తల్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి, ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు డీ.మల్లేష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివరెడ్డి,యువనాయకులు ఇర్ఫాన్, వంశీగౌడ్, ఆరిఫ్‌తదితరులు పాల్గొన్నారు.నాయకులు మాట్లాడుతూ చిట్టెం రామన్న ప్రజల సంక్షేమం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు.

## నామినేషన్ దాఖలు చేసిన బీజేపీ అభ్యర్థిగా శ్వేతా సత్య యాదవ్

**నారాయణ పేట, జనవరి 30 ప్రభాతవార్త :** నారాయణపేట మున్సిపల్ ఎన్నికల వేడి రోజురోజుకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో బీజేపీ మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి కొండ శ్వేతా సత్య యాదవ్ మద్దతుగా హైదరాబాద్ మాజీ మేయర్ బండ కార్తీక్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆమె సమక్షంలో అభ్యర్థి అధికారికంగా నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై అభ్యర్థికి ఘన స్వాగతం పలుకుతూ తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బండ కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ నారాయణపేట అభివృద్ధికి ఈ ఎన్నికలు కీలకమని, ప్రజలు అభివృద్ధికి కట్టుబడి పనిచేసే నాయకత్వాన్ని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. అభ్యర్థి కొండ శ్వేతా సత్య యాదవ్ మాట్లాడుతూ గెలుపు సాధిస్తే పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం మెరుగుదల, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు.

## మాజీ జెడ్పిటిసిని సత్కరించిన బిఆర్ఎస్ సర్పంచ్‌లు

**చిన్నంబావి, జనవరి 30 ప్రభాతవార్త :** విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన మాజీ జెడ్పిటిసి కేశి రెడ్డి వెంకటరమణమ్మ, చిన్నారెడ్డికి చిన్నంబావి మండలంలో నూతనంగా ఎన్నికైన బిఆర్ఎస్ సర్పంచ్ లు మాజీ జెడ్పిటిసి దంపతులకు శాలువా కప్పి, పూలబొకేతో అభినందనలు తెలియజేశారు.అనంతరం మాజీ జెడ్పిటిసి వెంకటరమణ చిన్నారెడ్డి, మండల టిఆర్ఎస్, బిజెపిలో నూతనంగా ఎన్నికైన సర్పంచులను శాలువాలు కప్పి అభినందించారు. ఈ సమావేశంలో గూడెం గ్రామ సర్పంచ్ వెంకట్ రెడ్డి, వెలగొండ సర్పంచ్ శరత్ కుమార్ రెడ్డి, చెల్లెపాడు సర్పంచ్ నరసింహ, చిన్నంబావి మాజీ సర్పంచ్ రంజిత్, చిన్నంబావి ఉపసర్పంచ్ బుచ్చన్న, వీరితోపాటు గూడెం గ్రామ నాయకులు బాలకృష్ణ, విష్ణు సాగర్, శ్రీనివాసులు, సింగోటం బాలస్వామి, గుంటి నారాయణ,మేకల గోపాల్,మేకల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీకి మేయర్ అవకాశం ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

హితవు పలికారు. స్పీకర్ కూడా కోర్టులను మోసం చేయడం, ఇంతకన్నా దారుణం ఇంకా ఏం ఉంటుందని ప్రశ్నించారు. ఫిరాయింపులు పై రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిలు ఎన్నికల ముందు మాట్లాడిన మాటలు ఒక్కసారి గుర్తు చేసుకోవాలన్నారు. బిఆర్ఎస్ చేసిన పనే కాంగ్రెస్ చేస్తుందని, కాంగ్రెస్ వర్గాక ఏంమార్పు ఉందని, ఆ రెండు పార్టీలకు పెద్ద తేడా ఏమీ లేదన్నారు. విద్య, వైద్యం,రోడ్లు, మౌలిక వసతులఅభివృద్ధి కోసం నిధులు కేవలం కేంద్రం నుంచి మాత్రమే వస్తున్నాయని స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ మట్టు పక్కల బైపాస్ రోడ్ల నిర్మాణం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం నిధు ల వల్లే ఇదే సాధ్యమైంది అన్నారు. మహబూబ్ నగర్ పట్టణ ప్రజలకు కాంగ్రెస్, బిఆర్ఎస్ లు చేసింది ఏం లేదని, మహబూబ్ నగర్ పట్టణ అభి వృద్ధి కేంద్ర ప్రభుత్వం తోనే సాధ్యం అవుతుందని స్పష్టం చేశారు. ప్రజలు ఇప్పటికే హామీలు కాంగ్రెస్ తంగలో తొక్కిందని, ఎన్నికలు రాగానే శంకు స్థాపనలు చేయడం, కొబ్బరికాయలు కొట్టి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

కార్యదర్శులు సరి చూసుకోవాలని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రస్తుత వేసవిలో ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటిసమస్య రాకుండా నిబద్ధతతో పని చేయాలని సూచించారు. జిల్లా స్థాయి అధికారులు మారుమూల ప్రాంతాలను సైతం సందర్శిస్తూ నీటి సరఫరా తీరుతెన్నుల గురించి వారి ద్వారా క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు. ప్రస్తుత వేసవి సీజన్ దృష్ట్యా మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు, ఎంపిడిఓలు సమన్వయంతో, సమిష్టిగా పని చేయాలని అన్నారు. ఫిబ్రవరి 2వ తేదీ లోపు జిల్లాలో అన్ని గ్రామాల్లో మంచినీటి మరియు పారిశుద్ధ్య కమిటీలను ఏర్పాటు చేసి,నీటి సరఫరావ్యవస్థను నిశితంగా పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ఫిబ్రవరి 2వ తేదీ నుండి 20వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆదేశిస్తూ, ఆయా మండలాల ఎంపీడీఓ మరియు మిషన్ భగీరథ ఏ.ఈలుమండల స్థాయి బృందాలుగా ఏర్పడి, ఆయా మండలాల్లోని అన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు, గ్రామ సెక్రటరీలతో కలిసి ప్రతి వీధిలో పర్యటించాలని తెలిపారు. గ్రామస్థాయిలో ఉన్న తాగునీటి సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, నీటి కొరత ఏర్పడకుండా వేసవిలో తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు తెలిసేలా చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ ఇంట్రా విజయ్ శ్రీ, మిషన్ భగీరథ ఈఈ గ్రిడ్ సుధాకర్ సింగ్ పాల్గొన్నారు.

## నష్టపరిహారం చెల్లించాలని రైతుల ధర్నా

(మొదటి పేజీ తరువాయి)

గతంలో ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం అందజేస్తామని జిల్లా స్థాయి అధికారులు రైతులతో హామీపత్రాలపై సంతకాలు తీసుకున్నారని ఇంతవరకు నష్టపరిహారం అందజేయడం లేదని ఇలాగే ప్రవర్తిస్తే రైతుల న్యాయమైన హక్కుల కోసం పోరాటం చేస్తామని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య బిజెపి నాయకులు బుచ్చిబాబు గౌడ్ సాయినాథ్ గోదా ఆంజనేయులు ఆశన్న పలువురు ముంపు రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తరపున ఏ ఫామ్ అందజేసిన డిసిసి అధ్యక్షులు

**మహబూబ్‌నగర్ జనవరి30 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌కు గురువారం కాంగ్రెస్ పార్టీ తరఫున డిసిసి అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ ఏఫామ్ అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చంద్రకుమార్ గౌడ్, బెక్కరి మధుసూదన్‌రెడ్డి, డిసీసీమీడియా సెల్ కన్వీనర్ సిజే బెనహర్ పాల్గొన్నారు.

## నేడు కళ్యాణోత్సవం

- బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన జడ్చర్ల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం
- ఫిబ్రవరి 1న రథోత్సవం, 2న శకటోత్సవం

**జడ్చర్ల,జనవరి 30 ప్రభాతవార్త:** జడ్చర్ల లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబు అయింది. నేటి నుంచి వారం రోజుల పాటు బ్రహ్మోత్సవాలు జాతర జరగనున్నది. నేడు కళ్యాణోత్సవం, ఫిబ్రవరి 1న రథోత్సవం, 2న శకటోత్సవం నిర్వహించనున్నారు. ఈనెల 8న గరుడ, శేష వాహన సేవలు స్వామివారికి చేపట్టనున్నారు. ఈ మేరకు ఆలయ ధర్మకర్త నరహరి భీమ్ సేనాచార్య, ఆలయ సిబ్బంది, నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. జడ్చర్ల వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## మద్దూరు మున్సిపాలిటీలో నామినేషన్ల ముగింపు

**మద్దూరు, జనవరి 30 ప్రభాతవార్త :** మద్దూరు మున్సిపాలిటీ కేంద్రంలో రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగిసింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరఫున పలువురు అభ్యర్థులు తమ నామినేషన్లను అధికారులకు అందజేశారు.1వ వార్డు ఎస్. సంగీత కాంగ్రెస్, 2వ వార్డు కుడుగుంట నర్సింలు గౌడ్ కాంగ్రెస్, 3వ వార్డు జీడి మోనిక కాంగ్రెస్,7 వార్డ్ విజయ్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ 14 వ వార్డు మౌలానా బిఆర్ఎస్ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు.నామినేషన్ల సమర్పణ సమయంలో కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై అభ్యర్థులకు మద్దతు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో మున్సిపాలిటీ కేంద్రంలో రాజకీయ సందడి నెలకొంది.

## ఎన్నికల వేళ బిఆర్ఎస్‌లో చేరికలు

**గద్వాల జనవరి 30, ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల వేళలో గత రెండు రోజులుగా గద్వాల పట్టణంలోని పలు పార్టీల నాయకులు బిఆర్ యస్ పార్టీలో చేరుతున్నారు.టిక్కెట్టును ఆశించి భంగపడిన నాయకులు బిఆర్ యస్ పార్టీ లోకి వలస కట్టారు. ఏది ఏమైనా పట్టణంలోని బిఆర్ యస్ పార్టీలోకి చేరికలు ఆపార్టీకి కలిసివస్తుందని పలువురు వ్యక్తం చేస్తున్నారు.పార్టీలో చేరిన వారికి స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి డా.ఆంజనేయగౌడ్,నియోజకవర్గ బిఆర్ఎస్‌పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్.కేశవ్ లు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గద్వాల మున్సిపాలిటీ పరిధిలో 1,19 వ వార్డు లకు చెందిన కాంగ్రెస్,బిజెపి పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో రవి,వెంకటస్వామి,చిన్న రాముడు,కె.శివ రాముడు,బి.రాముడు,కె.కె.,శేషు, రంగన్న,భాస్కర్,ఎం.శివన్న,కె.పరశురాముడు,టీ.గోపాల్,నరేందర్,భీమన్న, బీచుపల్లి,తిరుపతన్న, ధర్మన్న, ఈశ్వర్, శేఖర్, రాజు, మహేష్, వున్నారు. అదేవిదంగా 32వ వార్డు నుండి పరశురాముడు, యు.కృష్ణ, తాయన్న, శేఖర్, కర్మ్మి, హరి, మోలాలి, నవీన్,జగదీష్, పరుష,నరసింహులు,రాముడు తదితరులు బిఆర్‌యస్ పార్టీ లో చేరారు.ఈ కార్యక్రమంలో అంగడి బసవ రాజు, మార్కెట్‌మాజీ వైస్ చైర్మన్ యూసుఫ్, ఎండి.మాజ్,ప్రహ్లాద్, వెంకటేశ్వర రెడ్డి, పటేల్ జనార్ధన్ రెడ్డి,శ్రీరాములు,శ్రీనివాస్, గోవిందు, రాము, నాగరాజు, రవి, ప్రహ్లాద్, రఘు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీభూలక్ష్మి చెన్నకేశవ స్వామికి పట్టువస్త్రాలను సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు

**గద్వాల జనవరి 30, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కోటలో వెలసిన శ్రీభూలక్ష్మి చెన్నకేశవస్వామి దేవాలయానికి బ్రహ్మోత్సవాల సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి దంపతులు పట్టు పట్టువస్త్రాలను సమర్పించారు. శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆవరణలో 15 రోజులుగా నియమనిష్ఠలతో పద్మశాలీలు తయారుచేసిన పట్టు వస్త్రాలను పంచలను స్వామివారికి సమర్పించారు.అనంతరం బ్రహ్మోత్సవాల వివరాలు తెలుసుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని వేదమంత్రాలతో అర్చకులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో విచారణ కర్త ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి
- ప్రిసైడింగ్,సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి30 ప్రబాతవార్త:** మునిసిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో జరగనున్న మునిసిపల్ ఎన్నికలను అన్ని రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకునే అవకాశం ఉన్నందున, ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రిసైడింగ్ అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా, అప్రమత్తంగా తమ విధులను నిర్వర్తించాలని సూచించారు. శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిగా శ్రద్ధగా విని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలపై సమగ్ర అవగాహన పొందాలని తెలిపారు. ఏవైనా సందేహాలు ఏర్పడితే, ప్రిసైడింగ్ అధికారులకు అందజేసిన కరదీపికను జాగ్రత్తగా అధ్యయనం చేసి, చట్టబద్ధంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే తమకు కేటాయించిన పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు సకాలంలో చేరుకొని, ఫారం-12కు సంబంధించిన అన్ని ఎన్నికల సామగ్రిని పూర్తిగా పరిశీలించి, ఏవైనా లోపాలు ఉన్నాయా లేదా నిర్ధారించుకోవాలని సూచించారు. తమకు కేటాయించిన సిబ్బందిని సమన్వయంతో సమీకరించి, అందరూ కలిసికట్టుగాఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శివేంద్ర ప్రతాప్,సీఎంఓ సుధాకర్ రెడ్డి, మాస్టర్ శిక్షకులు బాలు యాదవ్ బైకాని, నాగరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

# మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యం

- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి

**జడ్చర్ల, జనవరి30 ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని, ముడా నిధులతో మౌలిక వసతుల కల్పనా నాణ్యతతో, గడువులో పనులు పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్‌రెడ్డి ఆదేశించారు. జడ్చర్ల మున్సిపాలిటీ 14వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు సంజీవయ్య కాలనీలో రూ.1.15 కోట్ల ముడా నిధుల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సిమెంట్ కాంక్రీట్‌రోడ్లు, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు సౌకర్య వంతమైన రవాణా, వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు లేకుండా శాశ్వత పరిష్కారం అందించేందుకు ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. అభివృద్ధి పనులన్నీ నాణ్యత ప్రమాణాలతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వ సహకారంతో జడ్చర్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నర్సింహులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి

# దేవరకద్ర మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

### దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

**దేవరకద్ర, జనవరి 30 ప్రభాతవార్త:** దేవరకద్ర మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం ఖాయమని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం దేవరకద్ర మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడాతు ప్రజా సంక్షేమం, పట్టణాల అభివృదే ప్రభుత్వ లక్ష్యం అని చెప్పారు. దేవరకద్ర మున్సిపాలిటీ ప్రజల ఆశీస్సులతో మునిసిపాలిటీలోని 12కు 12 స్థానాలు గెలుచుకొని దేవరకద్ర మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తామని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. దేవరకద్ర మున్సిపాలిటీలో నీతికి, నిజాయితీకి ,ధర్మానికి, అధర్మానికి జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని దేవరకద్ర మున్సిపాలిటీ ప్రజానీకానికి పిలుపునిచ్చారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసిఅభివృద్ధిలో భాగస్వాములు కావాలని అభివృద్ధికి అండగా ఉండాలని దేవరకద్ర మున్సిపాలిటీ ప్రజానీకాన్ని కోరారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్నబియ్యం, ఉచితంగా రేషన్ కార్డుదారులకు పంపిణీ చేస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, దశాబ్ది కాలంగా పెండింగ్‌లో ఉన్న రేషన్ కార్డుల పంపిణీ, ఆరోగ్యశ్రీ పథకాన్ని 10లక్షల పెంపు,కార్పొరేట్‌ఆసుపత్రిలో వైద్యం పొందే ధైర్యాన్ని ప్రజలకు కల్పించామన్నారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, అంజన్ కుమార్ రెడ్డి, ఫారుక్ అలీ, రాజుగౌడ్, గోపన్‌పల్లి సర్పంచ్ బాలరాజ్, ముచ్చింతల సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, కురుమూర్తి చైర్మన్ గోవర్ధన్ రెడ్డి,ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ర్యాలీలో ఎమ్మెల్యే జిఎంఆర్

# ఫిబ్రవరి 3న రక్తదాన శిబిరం

**మాజీ మంత్రి డా. సి లక్ష్మారెడ్డి జన్మదినం పురస్కరించుకొని నిర్వహణ**

**ప్రతి కార్యకర్త, సిఎల్ఆర్ అభిమానులు పాల్గొని జయప్రదం చేయండి**

**మాజీ జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, బిఆర్ఎస్ నాయకుల పిలుపు**



సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

**జడ్చర్ల, జనవరి 30 ప్రభాతవార్త:** రాష్ట్ర మాజీ మంత్రి డా. సి లక్ష్మారెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 3న జడ్చర్ల పట్టణ కేంద్రంలోని ప్రేమ్‌రంగా గార్డెన్స్‌లో తలపెట్టిన రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య అన్నారు. శుక్రవారం జడ్చర్ల పట్టణ కేంద్రంలోని మాజీ మంత్రి నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిరుపేదల పెన్నిధి మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అని ఆయన పై ప్రేమతో ప్రతి ఒక్కరు రక్తదాన శిబిరంలో పాల్గొని ప్రాణ దాతలు కావాలని పిలుపునిచ్చారు. జడ్చర్ల పట్టణ కేంద్రంలోని కావేరమ్మ పేట మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఉదయం 8:00 గంటలకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. అక్కడి నుండి ఫ్లై ఓవర్ దగ్గర నుంచి ర్యాలీగా జడ్చర్ల కావేరమ్మ పేట చౌరస్తా వద్ద కేక్ కటింగ్ నిర్వహించి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహిద్దామని అన్నారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 3న ఉదయం 9: 00 గంటలకు జడ్చర్ల పట్టణ కేంద్రంలోని ప్రేమ్‌రంగా గార్డెన్‌లో జరిగే రక్తదాన శిబిరంలో పాల్గొన వలసిందిగా పార్టీ కార్యకర్తలు, అభిమానులను కోరారు. గత 22 సంవత్సరాలుగా మాజీ మంత్రి డా. సి లక్ష్మారెడ్డి పై అభిమానంతో పార్టీ శ్రేణులు అభిమానులు పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసినట్లు గుర్తుచేశారు. గత సంవత్సరం మాజీమంత్రి కొన్ని అనివార్యాల కారణాల వల్ల రాకపోయినా దాదాపు 2200 వందల యూనిట్ల రక్తదానం చేసి కార్యకర్తలు అభిమానులు కార్యకర్తలు తమ ప్రేమను చాటుకున్నారని తెలిపారు. ప్రేమ్‌రంగా గార్డెన్‌లో అనంతరం కార్యకర్తలకు అభిమానులకు అన్నదానం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ టౌన్ అధ్యక్షుడు పిట్టల మురళి,మండల పార్టీ అధ్యక్షుడు రఘుపతి రెడ్డి, సీనియర్ నాయకుడు శ్రీశైలం యాదవ్, ఇంతియాజ్ అహ్మద్ ఖాన్,రామ్మోహన్, కౌన్సిలర్లు సతీష్ నందకిషోర్‌గౌడ్, చైతన్య,డి.కృష్ణయ్య,కరాటే శ్రీను, బి.కృష్ణారెడ్డి, మల్లేష్ యాదవ్, రెడ్ క్రాస్ సొసైటీ నటరాజ్, యూత్ వింగ్ అధ్యక్షుడు విరేష్, మహమూద్, రాజు గౌడ్, అబ్దుల్ హబీబ్, శ్రీనివాస్ రెడ్డి ప్రదీప్ పాల్గొన్నారు.

# గద్వాల మున్సిపల్ బరిలో సిపీఐ పార్టీ అభ్యర్థిగా అడ్వకేట్ రమేష్

**గద్వాల జనవరి 30, ప్రభాతవార్త:** గద్వాల మున్సిపల్ ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నుండి మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థిగా అడ్వకేట్ రమేష్ బరిలో దిగారు. పట్టణంలోని సుంకలమ్మ మెట్టు వీదికి చెందిన ఆయన వృత్తి రీత్యా అడ్వకేట్ అయిన సుంకులమ్మ మెట్టు వీదిలో రాజకీయాల్లో పట్టు ఉండడంతో రమేష్ 30వ వార్డు నుండి కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేశారు. గతంలో 20ఏళ్లుగా ఈవార్డు ఎస్సీ, ఎస్టీ లకు రిజర్వ్ కావడంతో ఈ వార్డులోనీ బీసీలు వారికి సపోర్టు చేసి గెలిపించారు. ఈ వార్డులో బీసీ కమ్యూనిటీ వారు అదికంగా ఉన్నా ఎస్సీ, ఎస్టీలకు రిజర్వులతో బీసీలు పోటీలకు దూరంగా ఉన్నారు. చాల ఏళ్ళ తర్వాత ఈవార్డు బీసీలకు కేటాయించడంతో కౌన్సిలర్ పదవికి పోటీ దారులు పెరిగారు. రమేష్ గతంలో రాజకీయంగా డీకే అరుణ, భారత సింహా రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి ల నేతృత్వంలో పనిచేశారు. ఈ వార్డు నుండి గతంలో కౌన్సిలర్ అభ్యర్థిగా బంగ్లా నాయకులు బలపరిచిన అభ్యర్థులను రమేష్ తన అనుచర బృందంతో కలిసిగెలిపించడం జరిగింది. సుంకలమ్మ మెట్టులో బీసీల నుండి పోటీ పెరగడంతో ఆయన ఆశించిన పార్టీ నుండి టిక్కెట్ లభించక పోవడంతో మొదటి నుండి కమ్యూనిస్టు భావాలున్న అతను సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, రాము,వెంకట్రాములుతోకలిసి మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేశారు.



నామినేషన్ దాఖలు చేసి వస్తున్న అడ్వకేట్ రమేష్


## ముగిసిన మున్సిపల్ నామినేషన్

### -22 వార్డులకు 154 నామినేషన్ దాఖల్

**కల్వకుర్తి, జనవరి 30 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తుండగా 3 రోజులపాటు ఆశావాహులు తమ ధృవపత్రాలతో నామినేషన్లు దాఖలు చేశారు. మొదటి రోజు 14 నామినేషన్లు దాఖలు కాగా,రెండొవ రోజు 57, మూడోవా రోజు 84 వివిధ పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడంతో మొత్తం 22 వార్డులకు 154 నామినేషన్లు దాఖలఅయ్యాయి.31న నామినేషన్ల పరిశీలిన, ఫిబ్రవరి 1 నామినేషన్ల సవరణకు దరఖాస్తు చేసుకోవాలి, ఫిబ్రవరి 2న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి3నదాఖలు చేసిన నామినేషన్ల ఉపసం హరణ చేసుకునేందుకు అవకాశం ఉన్నది. ఇందులో బీజేపీ పార్టీ నుండి 25,కాంగ్రెస్ పార్టీనుండి 25,ఎంఐఎం3, బీఆర్ఎస్ నుండి 21, సీపీఐ నుండి1 మరియు స్వంతంత్ర అభ్యర్థులు6, మొత్తం 81 నామీనేషన్లు దాఖలైనట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. నామినేషన్ల చివరి రోజు కావడంతో నామినేషన్ దాఖలు చేయాల్సిన సమయం ముగిసినప్పటికీ క్యూ లైన్‌లో నిలుచున్న అభ్యర్థుల వద్ద అధికారులు నామినేషన్ పత్రాలను స్వీకరించారు.

## హత్యాయత్నం కేసులో ఇద్దరి రిమాండ్

**బిజినేపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:** కారుకొండ గ్రామంలో భూ తగాదాలో గురువారం మమ్మద్ ఫయాజ్ పై దాడి చేసిన ఇద్దరు నిందితు లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై కే. శ్రీనివాస్ తెలి పారు. భూతగాదాలు, పాత కక్షల కారణంగా మమ్మద్ ఫయాజ్ పై దాయాదులైన మహమ్మద్ ఖలీలుల్లా, కలీముల్లా పంట పొలం వద్ద దాడి తీవ్ర గాయాల పాలు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఇరువురు నిందితులు పోలీస్ స్టేషన్లో లొంగిపోవడంతో బాధితుడి భార్య రహి మునీసా బేగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నిందితులను రిమాండ్ కు తరలిస్తున్నట్లు వివరించారు. దాడిలో తీవ్ర గాయాల పాలైన మమ్మద్ ఫయాజ్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబీకులు తెలిపారు.




హత్యాయత్నం కేసులో నిందితులను రిమాండుకు తరలిస్తున్న ఎస్సై శ్రీనివాస్

## కంట్రోల్ రూమ్‌ను సందర్శించిన కలెక్టర్

**నారాయణపేట, జనవరి 30 ప్రభాతవార్త:** నారాయణ పేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా కంట్రోల్ రూమ్ పనితీరును పరిశీలించారు. సంబంధిత అధికారులతోమాట్లాడుతూ మున్సిపల్‌ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించి ఉన్నతాధికారులకు చేరవేయాలని సూచించారు. కంట్రోల్ రూమ్‌కు ఎలాంటి ఫిర్యాదులు వచ్చాయా అని ఆరా తీశారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా సాగేందుకు అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**కొల్లాపూర్, జనవరి30 ప్రభాతవార్త:** పెంట్లవెల్లి మండల పరిధిలోని జాలుబావి తండాలో మంగళవారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగిన నేపథ్యంలో పెంట్లవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కొండూరు గ్రామ మాజీ సర్పంచ్ నల్లపోతుల గోపాల్ బాధిత కుటుంబానికి అండగా నిలిచారు.జాలుబావి తండాకు చెందిన రెడ్డి పరశురాముడు తన వ్యవసాయ పొలంలో ఏర్పాటు చేసుకున్న నివాస గృహం మంగళవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనతో కుటుంబం తీవ్ర ఆర్థిక, మానసిక నష్టాన్ని ఎదుర్కొంది. ఈ విషయం తెలుసుకున్న నల్లపోతుల గోపాల్ శుక్రవారం స్వయంగా జాలుబావి తండాకు చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి, తన వంతు ఆర్థిక సహకారాన్ని అందించారు. ప్రభుత్వ పరంగా కూడా బాధిత కుటుంబానికి తగిన సహాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొండూరు గ్రామంలో సర్పంచ్ కేతూరి ధర్మతేజ,ఉప సర్పంచ్ వడ్డేమాన్ రాముడు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మీనీగా శ్రీను, కావలి ఈశ్వరయ్య, నల్లబోతుల వెంకటయ్య, సంఘనమోని రాము, నల్లపోతుల కురుమయ్య, నల్లోతుల వెంకటయ్య, సత్యం, రాము,పరుశరాముడు,కృష్ణ,డీలర్ కురుమయ్య,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నివారణపై అవగాహన

**నవాబుపేట, జనవరి30 ప్రభాతవార్త :** గాంధీ వర్ధంతి పురస్కరించుకొని మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో జిల్లా వైద్యాధికారుల ఆధ్వర్యంలో లెప్రసి అవగాహన ప్రోగ్రాం నిర్వహించారు. జిల్లా వైద్యాధికారులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుష్టు వ్యాధి మైక్రో బ్యాక్టీరియా లేప్రే అనే బాక్టీరియా వల్ల వస్తుందన్నారు. కుష్టు వ్యాధి నివారణకు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో నవాబుపేట పిహెచ్‌సి సిబ్బంది ముఖ్య అతిథిగా డా.కృష్ణ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. శశికాంత్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. రాజు నాయక్, లేప్రోసి ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, డిపిఎంఓ, నవాబుపేట సర్పంచ్ గీతారాణి, ఉప సర్పంచ్, అజహర్ ఉపసర్పంచ్ నరేష్‌గౌడ్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ నరసింహాచారి, సుధాకర్‌చారి, వార్డు సభ్యులు, గ్రామస్తులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోకు ఘన సన్మానం

**నర్వ, జనవరి 30 ప్రభాతవార్త:** ఎంపీడీఓల సంఘం నారాయణపేట జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన నర్వ ఎంపీడీఓ టి.శ్రీనివాసులును రాయికోడ్ గ్రామ ఉప సర్పంచ్ మ్యాతరి గోపాల్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.అయనకు శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాతర్‌చేడ్ గ్రామానికి చెందిన బి.వెంకటేష్, యల్.మన్యం, ఎన్.వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

**నర్వ, జనవరి 30 ప్రభాతవార్త:** నర్వ మండలం కుమార్ లింగం పల్లి గ్రామంలో ఉన్నటువంటి కొత్త కాలనీలో గత కొన్ని సవత్సరాలుగా విద్యుత్ స్తంభాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సమస్యను గ్రామ సర్పంచి మెట్ల శివ నర్వ మండల కాంగ్రెస్ నాయకుల దృష్టికి తీసుకువెళ్లగా వారు మంత్రి వాకిటి శ్రీహరి తో మాట్లాడి విద్యుత్ స్తంభాలను ఇప్పించడం జరిగింది.శుక్రవారం గ్రామ సర్పంచ్ మెట్ల శివ ఆధ్వర్యంలో గ్రామం లోని కొత్త కాలనీలో కాంగ్రెస్ విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయించడం జరిగింది. కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసినందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**పోషకలతో ఆరోగ్యవంతమైన జీవితం : కనాయపల్లి సర్పంచ్ పి నాగయ్య**

**కోయిలకొండ జనవరి30, ప్రభాతవార్త:** అంగన్వాడీ కేంద్రాలలో లభించే పోషకాహార పదార్థాలతో చిన్నారి విద్యార్థులు ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చని కోయిలకొండ మండలంలోని కనాయపల్లి గ్రామ సర్పంచ్ పి నాగయ్య చిన్నారి విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. శుక్రవారం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన సమావేశానికి సర్పంచ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.అంగన్వాడి కేంద్రాలలో పోషక విలువలు గల ఆహారం లభించడం జరుగుతుందని అందుకోసం అంగన్వాడి కేంద్రాలలోనే చిన్నారి విద్యార్థులు సంపూర్ణ భోజనం చేసే విధంగా తల్లులు సహకరించాలన్నారు.ప్రతి ఒక విద్యార్థి అంగన్వాడి కేంద్రానికి వచ్చి అక్కడే భోజనం చేసే విధంగా తల్లులు చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామ ఉపసర్పంచ్ డి వెంకట్ రాములు, పట్వారి వెంకట్ రెడ్డి ,ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు ప్రజ్ఞ, అంగన్వాడీ టీచర్లు పి మొగులమ్మ, జోష్ణ,ఆశావర్కర్లు కృష్ణమ్మ, ఆయాలు మొగులమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపల్లి సర్పంచ్‌కు పితృవియోగం

**దేవరకద్ర, జనవరి30 ప్రభాతవార్త:** పుట్టపల్లి గ్రామ సర్పంచ్ చెన్నకేశవులుకు పితృవియోగం కలిగింది. పుట్టపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ తండ్రిపెద్ద కొండన్న అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి పుట్టపల్లి గ్రామానికి చేరుకొని కొండన్న పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి ప్రగాఢసానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో పుట్టపల్లి, కౌకుంట్ల, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలెంలో లెప్రసీపై అవగాహన ప్రతిజ్ఞ

**బిజినేపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:** భారత జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పునస్కరించుకొని పాలెం గ్రామంలో గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పించి లెప్రసీపై అవగాహన, ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాలెం ఉపకేంద్రం వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివక్షన్ అంతం చేయడం గౌరవాన్ని కాపాడటం అనే నినాదం పై ఈ నెల 30వ తేదీనుండి వచ్చేనెల 13వ తేదీ వరకు గ్రామాల్లో కుష్టు వ్యాధి లక్షణాలు గుర్తించుటకై వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి వ్యక్తిని పరీక్షించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ రిటైర్డ్ అధికారిడా.పాపిశెట్టి గోపాల్,గ్రామ సర్పంచ్‌బోనాసి రామకృష్ణ, ఉపసర్పంచ్ శ్రీనివాసులు,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కూనగోవర్ధన్, ఏఎన్ఎంజి.గజవర్ధనమ్మ, ఆశా వర్కర్ల జిల్లా అధ్యక్షురాలు బోనాసి జయమ్మ, ఆశాలు శమేం, విజయ లీల పార్వతి, వరలక్ష్మి పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గాంధీ వర్ధంతి

**మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 30 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మహాత్మాగాంధీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ ఆశయ సాధనకు అందరం పునరంకితం కావాలని అన్నారు. గాంధీజీ సేవలు దేశంలోనే కాకుండా యావత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, సీనియర్ నాయకులు చంద్రకుమార్ గౌడ్, డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు బెక్కరి మధుసూదన్‌రెడ్డి, బాలస్వామి, బ్రహ్మయ్య, సుభాష్ ఖత్రీ పాల్గొన్నారు.